ప్లాస్టిక్ కేస్
ఇంపోర్టెడ్ ఆ మెటీరియల్స్‌లో మన్నికకు వాగ్దానము, మరి గాంధీ ప్లాస్టిక్ కేస్ రమ్యమైన రంగులలోను, అన్ని స్టైల్‌లలోను ఆంధ్రదేశంలో ప్రప్రథమముగా తయారు చేయబడుచున్నవని తెలుప సంతసించుచున్నాము. మరియు మా ఫ్యాక్టరీలో తయారగు ప్లాస్టిక్ ఆర్టికిల్స్, ప్లాస్టిక్‌కేస్ మొదలగునవి చిల్లరగాను హోల్‌సేలుగాను లభించబడును.
విజయా ప్లాస్టిక్స్,
ఇండస్ట్రియల్ ఎస్టేట్ : : ఏలూరు (ఆం.ప్ర)
మా ప్రొడక్ట్స్‌కు వ్యాపారానుభవముగల స్టాకిస్టులు కావలెను

ఆంధ్రపత్రిక

Regd No. M 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 158

మహేంద్రా దర్బార్ బీడీ
MAHENDRA DURBAR BIDI
ESTD 1945
महेंद्रा दर्बार बीडी
INDRA PERFUMERY WORKS
P.B. NO. 22. KOLAR (MYSORE STATE)

సోమవారం 9-9-1963 ★★★ 301544 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

రష్యాలో స్థిరపడిన చైనీయుల మూకఉమ్మడి అరెస్టు

వ్లాడివాస్టక్ నుంచి పూర్తిగా తరిమివేత

సరిహద్దులలో ఉద్రిక్తతఫలితంగా స్వీయ భద్రతకు సోవియట్ ప్రభుత్వం చర్యలు

లండన్, సెప్టెంబర్ 8:

చైనా సరిహద్దుగాగల సోవియెట్ ప్రాంతంలో సోవియెట్ పౌరసత్వం స్వీకరించి నివసిస్తున్న చైనీయులను చాలా మందిని అరెస్టు చేసినారని, వ్లాడివోస్టక్‌లో నివసిస్తున్న చైనీయుల నందరిని అచ్చటినుంచి పంపివేశారని ఇక్కడకు వార్తలు అందినవి.

సోవియెట్ ఉపగ్రహ రాజ్యాలనుంచి వ్లాడివోస్టక్‌కు వచ్చిన యాత్రికులు మున్నగువారు చైనీయులలో—వారు సోవియెట్ పౌరులైనప్పటికీ—ఎట్టి సంబంధాలు పెట్టుకోవటని పెద్దరించబడినట్లు కూడా వార్త అందింది.

కజక్‌స్థాన్ రిపబ్లిక్ రాజధాని అల్మాఆటా నుంచి అందిన వార్తలుబట్టి చైనీయులను పోలీసులు అరెస్టు చేస్తున్నారని, వారిని పొరుగు ప్రాంతం క్రిగిజ్ రిపబ్లిక్‌కు పంపివేస్తున్నారని తెలుస్తున్నది

సోవియెట్ రష్యాలోని పలుప్రాంతాలలో నివసిస్తున్న చైనీయులపై అధికారులు నిఘా వేసివుంచినట్లు పాశ్చాత్యరాజ్యాలకు వార్తలు అందినవి.

1959 లో తయారుచేసిన జనాభాలెక్కల ప్రకారం సోవియెట్ పౌరులుగా 26,000 మంది చైనీయులు వున్నారు. వారిలో చాలా మంది చైనా–రష్యా సరిహద్దులో నివసిస్తున్నారు. వారి ఉనికి దేశభద్రతకు ఉపద్రవకలదని సోవియెట్ అధికారులు భావిస్తున్నారు.

రష్యా–చైనా విభేదాలపై ప్రత్యేక పరిశీలనలు, పరిశోధనలు జరిపిన 'స్కాట్స్‌మన్'పత్రిక సంపాదకీయం వ్రాస్తూ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికను "తెగేవరకు సాగదీసింది రష్యాయే నని చైనా ఆలోచించినట్లు పేర్కొన్నది

కాగితాలపై కొట్లాట

సరిహద్దుపై భారత్‌తోనే తగవులో మునిగివున్న చైనా రష్యాతోకూడా సంఘర్షణకుదిగి, రష్యా, భారత్‌లను ఏకంచెయ్య సాహసించడమనేది ఎన్నటికీ జరగదన్నది.

కాగితాలపైన, ప్రచార ధోరణిలోను రష్యా, చైనాలమధ్య వివాదం సాగుతున్నదేకాని అది హద్దుదాటి సైనిక సంఘర్షణగా పరిణమించబోదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

జైపూర్ ఏ.ఐ.సి.సి. సమావేశం

నవంబర్ 3, 4 తేదీలలో ఆహ్వానసంఘం ఏర్పాటు

జైపూర్, సెప్టెంబర్ 8: నవంబర్ 3, 4 తేదీలలో యిక్కడ జరుగనున్న అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశానికి, శ్రీయుతులు రామ్ కిశోర్ వ్యాస్, రవికరణ్ జోషీ కార్యదర్శులుగా, రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం, నిన్న ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఆహ్వానసంఘం నభ్యుల్లో ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, అంతరంగిక శాఖామంత్రి శ్రీ మథుర్‌దాస్ మథుర్, వ్యవసాయమంత్రి శ్రీ రాధారామ్ మీర్డా, పబ్లిక్‌వర్క్స్‌శాఖామంత్రి శ్రీ హరీష్ చంద్ర, ఉన్నారు.

అఖిలభారత కాంగ్రెస్ జయపూర్ సమావేశం యీ సంవత్సరం నవంబర్‌లో 3, 4 తేదీలలో జరుగునట్లు ఢిల్లీలో అధికారరీత్యా నిన్న ఒక ప్రకటన జరిగింది.

కాంగ్రెస్ కార్యవర్గం, నవంబర్ 2 న సమావేశమవుతుంది.

పూరీకాంగ్రెస్ మహాసభ

జనవరి 8 నుంచి 12 వరకు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: భారత జాతీయ కాంగ్రెస్‌సమావేశం 1964 జనవరి 8 నుంచి 12 వరకు పూరీలో జరుగుతుందని నేడొక ప్రకటన జరిగింది.

దక్షిణ వియత్నామ్ బౌద్ధులు

సమితిలో ఆఫ్రేషియాదేశాల తీర్మానానికి భారత్ మద్దతు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7: దక్షిణ వియత్నామ్ బౌద్ధుల సమస్య గురించి సమితిలో ఆఫ్రేషియాదేశాలు తెచ్చే తీర్మానానికి మద్దతు యివ్వటానికి భారతదేశం సంసిద్ధ మద్దతు యిస్తుందని విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

సమితి సర్వప్రతినిధి సభ సమావేశం అజెండాలో యీ అంశాన్ని చేర్చాలని సంతకాలుచేసిన 13 ఆఫ్రేషియాదేశాల్లో భారతదేశం పేరు లేదని న్యూయార్కునుంచి తెలుపబడిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ యీ ప్రతినిధి పై విధంగా చెప్పారు.

మార్షల్ టిటోతో అమెరికా సందర్శన

వచ్చేనెలలో సంభవం

బ్రాగ్రేడ్, సెప్టెంబరు 8: వచ్చే నెలలాను అమెరికా వెళ్లుతున్నట్టు యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో నిన్న ధృవపరచారు.

బ్రాగ్రేడ్ సంత ప్రారంభోత్సవ రోజున, అమెరికా వాణిజ్య మంత్రి శ్రీ లూథర్ హోగెన్‌తో వెళ్లి మార్షల్ టిటో అమెరికన్ ప్రదర్శనశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ హోగెన్‌వద్ద సెలవు పుచ్చుకుంటూ, శ్రీ హోగెన్‌ను వాషింగ్టన్‌లో మళ్లీ చూస్తానని శ్రీ టిటో అన్నారు. మార్షల్ టిటోను మళ్లీ చూడటము తమకు సంతోషంగా వుంటుందని శ్రీ హోగెన్ అనగా, 5, 6 వారాల్లో మిమ్మల్ను చూస్తాను అని మార్షల్ టిటో అన్నారు.

నేపాల్ రాజు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: కాశ్మీరు పర్యటనను ముగించుకొని నేపాల్ రాజదంపతులు నేటి ఉదయం న్యూఢిల్లీ చేరుకొన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ 6 వ తేదీన విజ్ఞానభవనంలో జరిగిన స్థానిక స్వపరిపాలన కేంద్రమండలి సమావేశమును, రాష్ట్ర టౌన్ ప్లానింగ్‌శాఖలమంత్రుల సమావేశమును ప్రారంభించి, ఆ సందర్భమున ఏర్పాటైన ప్రదర్శనములో ఒక నమూనాను పరిశీలిస్తున్నారు,

బొకారో ఉక్కుమిల్లుకు వివిధదేశాల తోడ్పాటు

బ్రిటన్, జపాన్ ఆస్ట్రియాల సుముఖత్వం: అమెరికా అనాసక్తితో రష్యా ఆసక్తి వృద్ధి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

కొత్త ఉక్కు కర్మాగారానికి వివిధదేశాలనుంచి సాధన సామగ్రి తెప్పించి, ఒక్క సంస్థ యాజమాన్యాన బొకారోలో దానిని చేర్చి ఫ్యాక్టరీ నెలకొల్పడానికిగల అవకాశాలు గురించి పారిశ్రామికవర్గాలు అమితశక్తితో పరిశీలనలు జరుపుతున్నవి.

మొదట అనుకొన్నట్లు అమెరికా ఈ కర్మాగార నిర్మాణ బాధ్యతను సంపూర్ణంగా వహించకపోయినట్లయితే ఇంగ్లండు, జపాన్, ఆస్ట్రియాలవంటి దేశాలు తాము సమకూర్చగల యంత్రసామగ్రి విషయమై బహుశా తెలుపవచ్చుననుకొంటున్నారు.

ఉక్కు, భారీపరిశ్రమలశాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటనకోసంకూడా ఆత్రంగా ఎదురు చూస్తున్నారు.

ఆయన కూడా కొన్ని యంత్రభాగాలను సమకూర్చేపనేకాని, అప్పులెక్కలకింద కాని, లేదా [illegible] వరంగానైనా యివ్వవచ్చు.

బొకారో ఉక్కు కర్మాగారానికి కొన్ని యంత్రాలు, జపాన్, ఆస్ట్రియాలు యివ్వవచ్చు.

దుర్గాపూర్‌లో భారతప్రభుత్వం (హిందూస్థాన్ స్టీల్‌సంస్థ) నెలకొల్పనున్న ఎల్లాయ్, టూల్ ఉక్కు కర్మాగారానికి యంత్రసామగ్రి సప్లయిచేసేందుకు జపాన్‌సంస్థలకు ఈవరకే కంట్రాక్టులు ఇచ్చినందువల్ల బొకారోగురించి జపాన్ ఇంచవరకు వివరాలు తెలుసుకొనలేదు.

మామూలు ఉక్కుమిల్లు సామగ్రి సప్లయి చేసేందుకు జపాన్ [illegible] కాంట్రాక్టు [illegible]

మద్రాస్ముఖ్యమంత్రి

సెప్టెంబరు 24 న ఎన్నిక

మద్రాస్, సెప్టెంబరు 8: కొత్త నాయకుని ఎన్నుకొనే నిమిత్తము మద్రాస్ శాసనసభా కాంగ్రెసు పక్షము సెప్టెంబరు 24 న సమావేశమవుతుందని ముఖ్యమంత్రి శ్రీ కామరాజు చెప్పారు.

సమావేశము ఎన్నిగంటలకు జరిగేది తరువాత ప్రకటించబడుతుందని దక్షిణాది పర్యటనముండి తిరిగివచ్చిన అనంతరం శ్రీ కామరాజు అన్నారు.

నూతన మద్రాస్ మంత్రివర్గము అక్టోబరు 2 గాంధీ జయంతినాడు ఏర్పడనున్నదని రష్ట్రీలలోనూ నూతన మంత్రివర్గాలు ఆరోజనే ఏర్పడాలని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డునుండి ఆదేశము ఏమీలేదని శ్రీ కామరాజు తెలియజేశారు.

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు తరఫున పర్యవేక్షకులుగా రానున్న శ్రీమతి ఇందిరా గాంధీ 23 సాయంత్రం లేదా ఆ మర్నాడు మధ్యాహ్నము మద్రాస్ చేరనున్నారని చెప్పారు.

శ్రీ కామరాజు సెప్టెంబరు 12 సాయంత్రము బయలుదేరి ఢిల్లీవెడతారు. జాతీయ సమీకరణమండలి, కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశాలలో పాల్గొని సెప్టెంబరు 16వ తేదీన తిరిగివస్తారు.

అక్టోబరు 27 న విజయదశమి: నవంబర్ 15 న దీపావళి

పండితమహాసభనిర్ణయం: హైద్రాబాద్‌లో ఐదురోజుల చర్చలు పరిసమాప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 8: శరన్నవరాత్రోత్సవములు, తిథి ప్రధానముగావున్నవి. ఈ శోభకృన్నామ సంవత్సరమున వచ్చినటువంటి అధికాశ్వీయుజము సంసర్పము అందువలన విత్త, నైమిత్తకదృష్ట దృష్టాభావములతో ఉద్దిష్టమై శరన్నవరాత్రోత్సవములు శుద్ధ అశ్వయుజములో-అనగా నిజఆశ్వీయుజములో (అక్టోబరులో) జరుపవలెను. విజయయాత్రాదులు కేవలం దృష్టఫలోద్దేశ్యముతో జరిపేవి గనుక దృగ్గణితానుసారముగా సెప్టెంబరులో చేయుచుమను" అని ఇక్కడ అయిదురోజులుగా జరిగిన గణితజ్ఞుల, ధర్మశాస్త్రజ్ఞుల సమావేశాలకు అధ్యక్షత వహించిన శ్రీ కృష్ణమాచార్యవర్కేడ్‌కార్ ఇరువురు తమ తీర్పులో తెలియజేశారు

వారి తీర్పు సంక్షిప్తముగా ఈ విధముగా ఉదహరించారు: "ఈ అయిదురోజుల జరిగిన సభలో ప్రధానముగా మూడు మీమాంసలు వుత్పన్నమైనవి. (1) నిత్యనైమిత్తిక కర్మలకు దృక్‌సిద్ధాంతము అనుసరణీయమా? సూర్యసిద్ధాంతము అనుసరణీయమా? (2) అధిక, క్షయ, సంసర్ప అంపోవృతి, ప్రాక్పాత, మలిముచ్చము, మలమాసము, చైత్రాది మాసములు నిర్ణయించేది? (3 ఇప్పుడు వివాదమాసములో ఎప్పుడు ఏ కర్మ చేయవలె?

సిద్ధాంత నిర్ణయం

'వాసిష్ఠ, వ్యాస, నారదాదిమునులు తమ గ్రంథములందు సూర్యసిద్ధాంతమును వర్ణించి "కాలజ్ఞానాంతు తత్‌సిద్ధాంతం" అని చెప్పివారు. 'దృక్‌సిద్ధేందు భేదాత్సాధనము ప్రమాణత్' అను శ్లోకము సూర్యసిద్ధాంత పండితులు ఉదహరించినారు. దీనినను సరించి శ్రాద్ధాదులు, నిత్యనైమిత్తికము కు దృగ్గణితమే ప్రమాణము సమర్థించిన ప్రమాణము. అకర్మములు వాటిన్నను. గనుక సూర్యసిద్ధాంతమే నిత్యనైమిత్తికము కు అనుసరణీయము. సిద్ధాంత దర్పణంలో సూర్యసిద్ధాంత ప్రస్తుతత్వయములే నిత్యనైమిత్తికము లకు తీసుకోవలెనని "గ్రావ్యోబహుభాగమాఖ్యాహ్వ ప్రతిపాదనము దాయ్యెహ్వ నిత్యనైమిత్తికేషు" అని వున్నది. సూక్ష్మప్రకాశిగ్రంథములో 'ఉద్యాపోపవదు ప్రయాణ విలు ఇత్యాదివాక్యములు దురి భిన్నమైన కర్మలకు దృక్‌సిద్ధాంతమును అనుసరించవలెనని వున్నవారి. పబడినది.

ఈనిధిలో ఏది అధికము? ఏది క్షయము? ఏది సంసర్పము? ఇత్యాది ప్రశ్నలు వచ్చినవి. శోభకృత్‌నామ సంవత్సరమున సూర్యసిద్ధాంతము ప్రకారము ఆశ్వయుజమే అధికము. మార్గశిర పుష్యమాసములు క్షయమాసము. ఇది అదృష్టఫలమునకు, నిత్యనైమిత్తిక కర్మలకు అనుసరణీయము. దీని ప్రకారము మహాలయమి అక్టోబరు 26, నిజయదశమి అక్టోబరు 27 నరకచతుర్దశి నవంబరు 15, అమావాస్య నవంబరు 15 రాత్రి తెల్లవారుఝామున వరకు వున్నదిగనుక 15 నాడే దీపావళి జరుపవలెను.

సూర్యసంక్రాంతి రోహిణీమాసము అధికము. తులాసంక్రాంతి యుక్త మాసము నిజఆశ్వయుజము. వృశ్చికసంక్రాంతియుక్త మాసము కార్తీకము ధనుస్సంక్రమణము మకరసంక్రమణము రెండు సంక్రమణములు కలిగిన మాసము మలమాసము అదే అంబాభ్యతలో పేరు కలిగియున్నది. అధిక ఆశ్వయుజ సంసర్పము క్రోధి చైత్రము మలిముచ్చము సంసర్పము నేడు సంకరుణమునందు చైత్రమాస నామధేయము కలుగుచున్నది."

కర్మల ఆచరణ

"తిథ్యర్థే ప్రథమే పూర్వాంద్వితీయార్థే తదుత్తరః మాసావితి"—అను స్మృతివాక్యము దాని ననుసరించి తిథి యొక్క పూర్వార్థ మాసములో 30 ఘడియలలోపల మార్గశీర్ష మార్గ కర్మములు చేయవలె. ఉత్తరార్థము 30 ఘడియలు పౌష్యమాస కృత్యము ను చేయవలె. గ్రహణాది ప్రయుక్త శ్రాద్ధాది ప్రకారముగా ఋయప్రాప్త శ్రాద్ధమని స్వీకరించి అపరాహ్ణాది ప్రతీక్షచేయకూడదు" అధికాశ్వీయుజములో సంసర్పము పేరు కలిగియుండుటచే అధికమాస ప్రయుక్త శుభ కర్మలకు అవకాశము కలుగుచు

"యాత్రా వివాహోత్సవాతకాదౌ"—అనే శ్లోకమున వచ్చిన 'వుత్సవ' శబ్దము వాఖానములో శ-న్నవరాత్రులు తీసుకోవలెనని శ్రీ ప్రద్యుమ్నాచార్యులుగారు సూచించారు అరవాదదని విశ్వనాథశర్మ ప్రభృతి పండితులు చెప్పారు. రెండురోజులు సర్వ జరిగినా తృప్తికరమైన సమాధానము రాలేదు. అందువల్ల పైన చెప్పిన నిర్ణయము ఇచ్చినాను.

అణ్వస్త్రరాజ్యమవాలన్న ఆశకు చైనా తిలోదకాలు

తైపే (ఫార్మోజా), సెప్టెంబర్ 8:

రష్యా తన సహాయ సహకారులను ఉపసంహరించుకున్న తరువాత, అణ్వస్త్రాలుగల రాజ్యంగా అవాలన్న ఆశను కమ్యూనిస్టు చైనా వదలుకున్నదని చైనా వార్తాసంస్థ 'హాంగ్‌హిన్' నిన్న ప్రకటించింది.

రష్యాలో రీసర్చి లేబొరేటరీలో పనిచేస్తున్న 30మంది ఉన్నతస్థాయి చైనా అణుశాస్త్రజ్ఞులను రష్యా బలవంతంగా వెనక్కి పంపివేసిందని, వారు ఈ నెల 2 వ తేదీన రష్యానుండి పెకింగ్‌కు బయలుదేరి వెళ్లారని హాంగ్‌కాంగ్‌నుండి వచ్చిన వార్తను చైనా వార్తాసంస్థ ఉట్టంకించింది.

చైనా ప్రధాన భూభాగంపై విస్తృతమైన అణు పరిశోధనా కేంద్రాలకుగాను 1955 నుండి చైనా దాదాపు 250 కోట్ల రూపాయలకు పైగా ఖర్చుచేసిన తరువాత రష్యా తన సహాయాన్ని పునఃపరిశీలించుకోవడం తాము విధిలేక రష్యన్ రీసర్చ్ లేబొరేటరీలు వదలిరావలసి రావడం చైనా అణుశాస్త్రజ్ఞులకు గుండెలు పగుల్‌గొట్టినట్లుందని చైనా వార్తాసంస్థ పేర్కొన్నది.

అమెరికా ఆయుధాలకు రూపాయిలలో చెల్లింపు

మరో పి. ఎల్. 480 పద్ధతిన ఏర్పాటుకు ఆలోచన: 1964 జనవరినాటికి ఒప్పందంపై చేర్పాళ్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:

సైనికసహాయ కార్యక్రమంక్రింద అమెరికా సరఫరాచేసిన ఆయుధాలకు రూపాయలలో మూల్యం చెల్లించే ఒప్పందం కుదుర్చుకునేందుకు భారత - అమెరికాదేశాల ఆర్థికప్రవీణులమధ్య సమాలోచనలు కొనసాగుతున్నాయి.

ప్రారంభంలో కనిపించిన కొని చిక్కులు ఇప్పుడు తొలగిపోయాయనీ, మామూలుగా లభించజేసే ఆర్థిక సరఫరతిమీదకంటే ఆయుధాలకుగాను ఖర్చుబుణాలపై వడ్డీరేటు తక్కువగా ఉంటుందనీ తెలుస్తోంది. అంచేగనే ఈ విధమైన బుణాలలో అధికభాగంమీద వడ్డీయే ఉండకపోవచ్చు.

ఏతావాతా 20–25 ఏళ్ల కాలంలో చెల్లించబడే కోట్లాది రూపాయల విమిత్యుటనూ" అన్నదే ప్రస్తుత సమస్యగా ఉన్నది.

అమెరికా ప్రభుత్వం ఆహారం విషయంలో లభింపజేసిన బుణాల పద్ధతిలో ఈ సందర్భంలో కూడా ఏదో ఒకవిధమైన "పి. ఎల్. 480" కార్యక్రమం రూపొందవచ్చునా తెలుస్తోంది.

ఇక పోతే దానికి దీనికి మధ్య ఉండే తేడా అల్లా ఈ సందర్భంలో రూపాయలను తిరిగి న్యూఢిల్లీకి పెట్టుబడిపెట్టే బాధ్యతను-శతవిధాల రక్షణ సామగ్రిగా ఉత్పత్తి పెంపకానికే కాదు—అమెరికా రక్షణశాఖ నిర్వహించవలసి ఉంటుంది.

ఈ సంవత్సరం డిసెంబరు మాసంలోగానే కోట్లాది డాలర్లు పెట్టుబడికి సంబంధించిన ఆ ఒప్పందంమీద సంతకాలు జరుగవచ్చు. ఒప్పందం సాధారణ రూపస్వభావాలను న్యాయశాస్త్రరీత్యాను, సాంకేతికంగాను దానిలో ఉండవలసిన అంశాలను ప్రస్తుతం పరిశీలిస్తున్నారు.

ఆయుధ సహాయం లభించడం జెయ్యటం మొదలు పెట్టింది. ఆగాయరూ, అందుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలో చిక్కులేకుండా అత్యవసరంగా కావలసిన యంత్రాలను సరిగ్గా పంపటమే విధానంగా ఉంది

దుబ్బుగారేపు తయారుచేయడం దు అన్న ఈ తరహాలోనూ సర్వకిలాలు సమకూరాయి

ఆర్థిక నిపుణులు లెక్కలు తయారు చెయ్యడమనుపే ప్రయోగాన్ని ప్రతిఘటించడానికి కొత్తగా సేకరించిన ఏడు పర్వత దళాల స్థైర్యానికి తగు సాధనసంపత్తిని సమకూర్చడం జరిగింది.

బ్రిటిష్ సహాయానికి సంబంధించినంతవరకూ, ఆ సహాయమంతా ఉచితంగానే లభిస్తున్నది.

గుజరాత్ కాంగ్రెస్‌లో తీవ్ర ప్రతిస్పందన

ఇద్దరు మంత్రుల రాజీనామాల ఆమోదం: రాష్ట్రనాయకులతో సంజీవయ్య చర్చలు

కొత్త మంత్రివర్గంమారాలని ప్రత్యర్థివర్గం పట్టుదల

అహమ్మదాబాద్, సెప్టెంబరు 8:

గుజరాత్ మంత్రివర్గంలోని ఆంతరంగికశాఖమంత్రి శ్రీ రసిక్‌లాల్ పరీఖ్, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీలశాఖమంత్రి శ్రీ రమాభాయ్ అదానీల రాజీనామాలను గుజరాత్ గవర్నర్ మెహ్దీనవాజ్‌జంగ్ రాత్రి ఆమోదించారు.

రష్ట్రీ మంత్రివర్గంలో ప్రముఖులుగా పరిగణించబడుతున్న యీ యిద్దరు తమ రాజీనామాలను ముఖ్యమంత్రి డా. జీవరాజ్ మెహతాకు నిన్న సమర్పించగా, వాటిని ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యలో సంప్రదించినమీదట గవర్నర్‌కు పంపించారు. పార్టీలో ఉభయవర్గాలవారుగా పడనూపిన విభేదాలను గురించి దర్యాప్తుజరపే నిమిత్తం కాంగ్రెసు అధ్యక్షుడు నిన్న సాయంత్రము యిక్కడికి వచ్చివున్నారు.

ఈ రాజీనామాలను గవర్నర్‌కు పంపేముందు, ముఖ్యమంత్రి డా. మెహతా, ఈ విషయమై ప్రధానమంత్రి శ్రీ నెహ్రూతోగూడా టెలిఫోన్‌పేద సంప్రదించినట్లు తెలిపారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు నిన్న సాయంత్రం యిక్కడికి రావటంలోనే ముఖ్యమంత్రి కలుసుకొని గంటా 20 నిముషాలసేపు సంభాషణలు జరిపారు.

గుజరాత్ ప్రదేశ్‌కాంగ్రెస్‌సంఘం తాలూకు ముగ్గురు కార్యకర్తలనుగూడా ఆయన కలుసుకొని 35 నిముషాలసేపు గోష్ఠి జరిపారు.

రష్ట్రీ శాసనసభా కాంగ్రెస్‌పార్టీ నాయకుడైనవాడు, తన అంతరాత్మ ఆదేశించినప్రకారంగాని లేదా తన ఆత్మ విశ్వాసం ప్రకారంగాని నడుచుకొనవలసినదే రేక యింకోవ్యక్తి చెప్పచేతనమరించి పోవలసిందే పెద్దసమస్యగా ఉన్నదని ముఖ్యమంత్రి కాంగ్రెస్ అధ్యక్షునితో చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ విషయాన్ని యిదమిద్దంగా నిర్ణయించవలసి ఉన్నది కాబట్టి యీ అంశంపై తీర్పు యివ్వవలసినదిగానూడా కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి ముఖ్యమంత్రి కోరినట్లు తెలిసింది.

క్రిందటి ఎన్నికలకుముందు చెలరేగిన వదేర్ల విభజన వివాదం దగ్గరనుంచి యిప్పటివరకు యీ వివాదంయొక్క పుట్టు పూర్వోత్తరాలను యావత్తూ డా. మెహతా ఆయనకు నివేదించినట్లు భావిస్తున్నారు.

వ్రస్తుత నాయకత్వంలో మార్పు తీరకతప్పదనీ నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలనీ ప్రత్యర్థి శాసన సభ్యులు గట్టిగా అభిప్రాయపడుచున్నట్లు గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం కార్యకర్తలు కాంగ్రెస్ అధ్యక్షునికి తెలియజరచారని తెలుస్తున్నది.

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ త్రిభువన్‌దాస్ పటేల్ నేడు కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి కలుసుకున్నప్పుడు యీ విషయంలో సంస్థ దృష్టిధోరణి ఏ విధంగా ఉన్నదీ వివరిస్తారు

ప్రత్యర్థి శాసనసభ్యులు, శ్రీ స. జీవయ్యను యీ మధ్యాహ్నం వేరువేరుగా కలుసుకొంటున్నారు.

ప్రతిపక్షవర్గంవారు కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి కలుసుకునేటప్పుడు, సంస్థ, పాలక విభాగాలు రెండిటి ప్రతినిధులు పాలుగొనటానికి అనుమతించాలన్న ఒక సూచనను కాంగ్రెస్ అధ్యక్షుడు నిరాకరించారు.

రెండురోజులు దర్యాప్తు

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య, నిన్న సాయంత్రం ఢిల్లీనుంచి విమానంలో యిక్కడికి వచ్చినప్పుడు, ముఖ్యమంత్రి డా॥ జీవరాజ్ మెహతా, తదితర రష్ట్రనాయకులు విమానాశ్రయంవద్ద ఆయనకు స్వాగతం చెప్పారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు, గుజరాత్ కాంగ్రెస్ వ్యవహారాలనుగురించి రెండురోజులు దర్యాప్తు జరుపుతారు. శ్రీ సంజీవయ్య యిక్కడి కాంగ్రెస్ భవనంలో మకాముచేస్తున్నారు.

పార్టీ విశ్వాస ప్రకటనను కోరేటట్లు ముఖ్యమంత్రిని ఆదేశించ వలసినదిగా గుజరాత్‌లోని 73 మంది కాంగ్రెస్ శాసనసభ్యులు, కేంద్ర పార్లమెంటరీ బోర్డును అభ్యర్థించిన మీదట, యీ విభేదాలనుగురించి దర్యాప్తు జరుపవలసినదిగా బోర్డు సెప్టెంబర్ 5 న ఢిల్లీలో సమావేశమైనప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి కోరిఉంది.

విమానాశ్రయంవద్ద తనను కలుసుకున్న పత్రికా విలేఖరుల ప్రశ్నలకు సమాధానం చెప్పటానికి శ్రీ సంజీవయ్య నిరాకరించారు.

రాజీనామా యిచ్చిన మంత్రులిద్దరూ నిన్నటి మంత్రివర్గ సమావేశానికి హాజరు కాలేదు.

తాము రాజీనామా చేయటంవల్ల ముఖ్యమంత్రి డా॥ మెహతా నాయకత్వాన్ని నిన్న పార్టీ ఆమోదించగలదన్న విశ్వాసంతో తాము రాజీనామాచేసినట్లు యీ యిద్దరుమంత్రులు తమ రాజీనామాలేఖల్లో పేర్కొని ఉన్నారు.

పార్టీ శ్రేయస్సు, రష్ట్రీయపాలన కుంటుపడకుండా ఉండాలన్న ఆ కాంక్షతో తాము రాజీనామా యిస్తున్నామని విరు వ్యక్తం చేశారు.

రాజీనామాలతో సమస్య పరిష్కారంకాదు

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం కార్యదర్శి ఒకరు, విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ, శ్రీ పటేల్, శ్రీ అదానీల రాజీనామా వల్ల సమస్య పరిష్కారమైపోయినట్లు భావించబడుతున్నదని అన్నారు.

సత్యర్థి శాసనసభ్యులు 73 మందితోను తాము మాట్లాడి ఉన్నామనీ కొత్త మంత్రివర్గం ఏర్పాటు కావాలనే వారు దృఢంగా కోరుకున్నారనీ ఆయన తెలిపారు.

జ్యోతి
విద్యుచ్ఛక్తి బిల్లు అత్యల్పం
దృఢనిర్మాణం-సులభోపయోగ శక్తి అధికం-కీర్ణకాం మన్నిక—విద్యుచ్ఛక్తి బిల్లు, పోషణ అద్భుతమైనవి—ఈ సుగుణాలుగల జ్యోతి వర్కర్ బర్నర్స్ పంపు రాకపోతేమంతలో అన్నిటికంటే అత్యుత్తమం. 4" నుంచి 24" వరకు వ్యాసంగల గొట్టపు నూతులకు అనుకూలం. వీరు తోడే శక్తి: గంటకు 4,00,000 గ్యాలన్‌వరకు. 300 అడుగుల ఎత్తు వరకూ తోడగలదు.
Quality is our Creed
జ్యోతి లిమిటెడ్
బరోడా-3
JY-884-TL EVEREST
బ్రాంచి: 69-సి, రాష్ట్రపతి రోడ్, క్లిప్స్‌టోన్, సికింద్రాబాద్. (ఆంధ్ర) ఫోన్: 74605

* వర్గ ప్రకటనలు *

కావలెను

"విశాఖపట్నం జిల్లాలోగల మాంగనీసు గనులలోను, ఖనిజ పరిశోధనలోను అనుభవము కలవారు మా సంస్థ తరఫున పనిచేయుటకు కావలెను. వివరములతో Box No. 2370 C/o ఆంధ్రపత్రిక, నుంగంబాక్కం-1 కి వ్రాయండి"

కనబడుటలేదు

నా కుమారుడు ఈరన్న మనస్థితి మతి లేనందున, కూడ్లిగి తాలూకా గజాపురం డాక్టరు తిమ్మప్ప దగ్గరయుంటూ, అక్కడ నుండి తప్పించుకపోయినాడు. పిల్లకాయవర్ణము తామనసలుపు, ఎత్తు దాదాపు 5 అ; వయస్సు 22 సం. ఆ పిల్లకాయను పిలుచుకొని వచ్చిన వారికి ప్రయాణకర్చులు కాక రూ. 50/- బహుమతి ఇవ్వగలవాడను, తుప్పదశాంతప్ప, పెండేకల్లు (ఆర్. ఎస్.) పత్తికొండ తాలూకా

అమ్మకము

1955 వాడ్ స్టేషన్ వాగన్. లోపలి యంత్రములు వెలుపలిబాడీ చాలా మంచి స్థితిలో నున్నవి. ఒకే డ్రైవరు, ఒకే యజమానిచే వాడబడినది. కొనదలచినవారు లూథరన్ మిషన్, మద్రాసు-నెల్లూరురోడ్‌మీది నాయుడుపేట, నెల్లూరుజిల్లా, నందు వచ్చి తనిఖీచేసి కొనవచ్చును, ముందుగా తెల్పి, నిర్ణయించుకొని, రావలెను. రు. 20,000 పైనపాట పెట్టేవారికి ఆ బండి విక్రయింపబడును. సీలువేసిన టెండర్లను శక్రటరీ, ఆంధ్ర లూథరన్ కాన్ఫరెన్స్, నాయుడుపేట, నెల్లూరు జిల్లా వారికి తేది 15 సెప్టెంబరు 1963 లోగా చేరునట్లు పంపకోరడమైనది.

సి. పి. డబ్ల్యు. డి. నాగపూరు

హైదరాబాదు (ఆంధ్రప్రదేశ్)వద్ద 50 కిలోమీటర్లు. ఎం డబ్ల్యు, ట్రాన్స్‌మిటింగ్ స్టేషన్ భవన నిర్మాణానికై సి. పి. డబ్ల్యు. డి. తోని అర్హతగల కంట్రాక్టర్లవద్దనుండి టెండర్లు మరియు రాష్ట్ర పిడబ్ల్యుడి, ఎంఇఎస్, రైల్వేలలోని సరియైన పట్టీలందుగల కంట్రాక్టర్లవద్దనుండియు సీల్డు టెండర్లు ఆహ్వానించుటకు సీనియర్ డివిజనల్ ఇంజనీర్, నాగపూరు సెంట్రల్ డివిజన్, సి. పి. డబ్ల్యు. డి. నాగపూరు, వారిచే 25-9-63 తేది సా॥ 3 గంటల వరకు మరల కోరబడుచున్నవి. ఎస్టిమేటుపొమ్ము రు. 1,01,500/- ఎర్నెస్టు పొమ్ము రు. 2,538/- టెండర్లను అదే రోజు సా॥ 3-15 గంటలకు తెరువబడును. ఎర్నెస్టు పొమ్మును ప్రభుత్వ ట్రెజరీ లేక రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలోగానిచెల్లించి పొందిన చలాన రసీదు టెండరునకు జతపర్చి పంపవలెను. టెండరు షరతులు ఫారములు కావలసినవారు ఫారమునకు రు. 10 చెల్లించి పై అధికారి ఆఫీసునుండిగాని లేక అసిస్టెంటు ఇంజనీరు, హైదరాబాదు సెంట్రల్ సబ్‌డివిజను, సి. పి. డబ్ల్యు. డి., సుల్తాన్ బజార్, హైదరాబాదు, వారినుండిగాని (ఈ పొమ్ము తిరుగు జమరాదు) 23-9-63 తేదీ మ॥ 3 గం॥ వరకు పనిచేయు ఏదివములోనైనను పంపబడును. పై విధముగ ఎర్నెస్టుపొమ్ము డిపాజిట్టు చెల్లించని టెండర్లను అచ్చితముగ నిరాకరింపబడును. DA-XI(939)/63

ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ల నియామక విషయము

ఏర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు, నెం. 1, ట్రాన్స్‌పోర్టు ట్రైనింగ్ వింగ్, ఏర్‌ఫోర్స్ స్టేషన్, లింపేట్, హైదరాబాదు - 19 వద్ద భారత విమానదళములో ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్లగ్గ ఉద్యోగ నియామకమునకు రిక్రూటింగు తేది 16-9-63 ఉ॥ 8 గంటలకు జరుగును.

విద్యార్హతలు: గుర్తించిన విద్యాసంస్థలో కనీసము తొమ్మిదివేల టీచింగు అనుభవము గల గ్రాడ్యుయేట్లుగ నుండవలెను.

వయస్సు: 21 నుండి 25 సం॥ వరకును, అవర్పు లేక మాస్టర్ల డిగ్రీలు పొందిన బి.టి. గ్రాడ్యుయేట్లకు 28 సం॥లు. తేది 1-11-63 నకు ఎక్కువ వయస్సు పొందువారు వరీక్షకు అనర్హులగుదురు.

పై దెలిపినచోటను, తేదీలోనుండ భ్యర్థులు సామాన్య జ్ఞానము, లెఖలు నందు వ్రాతపరీక్షకై ఉ॥ 8 గంటలకు హాజరు కావలసియుండును. అభ్యర్థులు తమ విద్యార్హత బుజువు పర్చ అసలు సర్టిఫికేట్లు తీసికొని రావలెను. వానితో టీచింగు అనుభవము, వయస్సులను బుజువుపర్చు పత్రములను దాఖలుపర్చవలెను. పరీక్షకై తమ సొంత కలములను, లెఖలకై ఇన్‌స్ట్రుమెంటు బాక్సులను తీసికొనిరావలెను. చివరకు ఎన్నుకోడిబన అభ్యర్థులను గ్రూపు II నందు 2వ తరగతి ఏర్‌ఫోర్స్ ఏర్‌క్రాఫ్ట్స్‌మెన్‌గ నియమింపబడుదురు. శిక్షణ విజయవంతముగ ముగిసినతర్వాత వారికి సార్జెంట్ హోదాలో ఉద్యోగమివ్వబడును.

తెండరు నోటీసు

తెనాలి తాలూకా, రావికంపాడు పంచాయతీలోని తెనాలి-రేపల్లె రోడ్డునుండి రావికంపాడువచ్చు విలేజి రోడ్డు రిపేరు కొరకు ఆ పంచాయతీ వారు ఇచ్చిన అంచనాలకు లోబడి పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు 14-9-63 సాయంత్రము 4 గంటలకు పంచాయతీ ఆఫీసులో ప్రెసిడెంటుగారిచే స్వీకరించబడును. టెండర్లు కారణము చెప్పకనే నిరాకరింపబడవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పని వివరము	ఎస్టిమేటు మొత్తము	డిపాజిట్టు
	రు.	రు.
1. రావికంపాడు పంచాయతీలోని తెనాలి-రేపల్లె రోడ్డునుండి రావికంపాడువచ్చు విలేజి రోడ్డు రిపేరు	3300	165
2. రావికంపాడు గాని నారాయణప్పగారి బజారు రిపేరుచేయించుట	900	45
3. రావికంపాడులోని కుమ్మరిపాలెం రోడ్డును రబ్బీషుచేయించుట	710	35
4. రావికంపాడులోని గోపయ్యగారి బజారు రిపేరుచేయించుట	530	30
5. రావికంపాడులోని గాంధి విగ్రహం బజారు రిపేరుచేయించుట	1350	70
6. రావికంపాడులోని వారప్పగారి బజారు రిపేరుచేయించుట	260	15
7. రావికంపాడులోని మొవ్వవారి బజారు రిపేరుచేయించుట	330	20
8. రావికంపాడులోని మొవ్వ-కొయ్యంముడివారి యిళ్ళ మధ్య బజారును రబ్బీషు చేయించుట	1000	50

దొడ్డపనేని వీరయ్య,
ప్రెసిడెంటు. పంచాయతీ, రావికంపాడు.
గుంటూరుజిల్లా.

క్రీడారంగం

భారత హాకీ జట్టుపై కీన్యా గెల్పు: 2-1 గోలులు

నైరోబీ, సెప్టెంబర్ 7: నేడిక్కడ జరిగిన మొదటి కెలెక్ట్ హాకీపోటీలో న్యా, భారత్ ను 2-1 గోలులతో ఓడించింది. పోటీ ప్రారంభమైన రెండవ నిముషంలోనే కెన్యా మొదటిగోలు చేసింది.

ఆ గోలును ఎడ్గార్ ఫెర్నాండెస్ సాధించారు. 21 వ నిముషంలో భారత ఆటగాడు గురుబక్స్‌సింగ్ గోలు చేశారుకాని మధ్యవర్తి దానిని అమోదించలేదు. కటింగ్ కారణంగా చెప్పారు. 26 వ నిముషంలో ఎడ్గార్ సోదరుడు ఎర్నెస్ట్ ఫెర్నాండెస్ రెండవగోలు చేశారు.

విరామానంతరం ఎనిమిదవ నిముషంలో చరణ్ జిత్ ఎంపిన బంతిని పోర్టిందర్‌సింగ్ అందుకొని గోలుకొట్టారు.

రెండవభాగంలో భారత గోల్‌కీపర్ క్రిస్టీ, రెండు భాగాలలోను కెన్యా గోలుకీపర్ జార్జి చాలాబాగా ఆడినారు.

దక్షిణాఫ్రికాపై భారత్ విజయం

థామస్‌కప్ పోటీలలో

ఫ్రెన్‌చెర్‌కార్‌గిల్ (న్యూజిలెండ్), సెప్టెంబర్ 7: థామస్‌కప్ షటిల్ బాడ్మింటన్ ఆస్ట్రేలియా మండలం మొదటి రౌండ్ మ్యాచీలో భారత్ దక్షిణాఫ్రికాపై 7-2 మ్యాచీలతో విజయమొందింది. నిన్న ఎనుగు మ్యాచీలు పూర్తికాగా చెరి రెండింటితో అవి సమంగా వున్నవి. నేడు మిగిలిన ఐదింటినీ భారత్ గెలుచుకొన్నది.

తదుపరి రౌండ్‌లో భారత్-మలేయాలు పోటీచేస్తాయి. ఈ వారాంతంతోనే వెల్లింగ్టన్‌లో ఈ పోటీ జరుగుతుంది.

దక్షిణాఫ్రికాతో పోటీలో ఐదు మ్యాచీలలో గెలుపొందిన భారతీయ ఆటగాళ్ళు శ్రీయుతులు డి. ప్రేమ్, టి. ఎస్. శేఖ్, డి. అన్నా, జి. జోక్, నందూపటేకర్: సి. డెవాండ్. మూడు సింగిల్స్ మ్యాచీలను, రెండు డబుల్స్ మ్యాచీలను గెలుచుకొన్నారు.

మెకెన్లీపై ఒసూనా విజయం

ఫారెస్ట్‌హిల్స్(న్యూయార్క్) సెప్టెం 7: నేడిక్కడ అమెరికా లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో మెక్సికో ఆటగాడు ఒసూనా నింబుల్డన్‌విజేత, అమెరికను మెకెన్లీని 6-4, 6-4, 10-8 గేములలో ఓడించి పైనల్సులకు చేరుకొన్నారు.

నిన్న క్వార్టర్ ఫైనల్సులో మెకెన్లీ 18 సంవత్సరాల వయస్కులకు ఎడమచేతి ఆటగాడు కోహెను 6-4, 4-6, 8-6, 6-4 గేములలో ఓడించారు. చివరిసెట్‌లో 0-3 గేములలో వెనుకబడివున్న మెకెన్లీ విజృంభించి విజయం చేజార్చుకొన్నారు.

విశ్వవిద్యాలయ జట్లకు రైల్వే కన్సెషన్లు

రైల్వేబోర్డు తిరస్కృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7: అంతర్విశ్వ విద్యాలయ టోర్నమెంటులు సందర్భంగా రైలు ప్రయాణాలు తక్కువ రేట్లలో కొనసాగించడానికి అనుమతివ్వవలసిందని అంతర్విశ్వ విద్యాలయ క్రీడామండలి చేసిన అభ్యర్థనను రైల్వేబోర్డు త్రోసిపుచ్చింది.

దేశంలో ఆత్యవసర పరిస్థితి ఏర్పడిన వెంటనే అన్ని టోర్నమెంటులకు రైల్వే కన్సెషన్‌లను రైల్వేబోర్డు చేద్దుచేసింది దరిమిలా జాతీయ పోటీలకుమాత్రం ఒరిగి కన్సెషన్లు మంజూరు చేసింది.

విశ్వవిద్యాలయ స్థాయిలో క్రీడలలో ప్రమాణాభివృద్ధి సాధించాలి అంటే రైల్వే కన్సెషన్‌లు అభిలషణీయమని ఇంటర్ యూనివర్సిటీబోర్డు రైల్వే బోర్డును ప్రసన్న రేఖలో పేర్కొన్నది.

మద్రాసు ఫుట్‌బాల్

మద్రాసు, సెప్టెంబర్ 7: నేటి సాయంకాల మిక్కడ ఎమ్. యు. పి. రజతోత్సవ ఫుట్ బాల్ టోర్నమెంటులో ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, దక్షిణ రైల్వే ఎథ్లెటిక్ అసోసియేషన్ జట్టును 4-0 గోలులతో ఓడించింది.

థ్రిలియార్డులో దక్షిణరైల్వే తీవ్ర పరిఘటన వచ్చిందికాని గోలు చెయ్యలేకపోయింది.

గ్రామస్థులు, పోలీసుల మధ్య సంఘర్షణ

కాల్పుల్లో ముగ్గురి మృతి

కలకత్తా, సెప్టెంబరు 3. నిన్న మూర్షిదాబాదు జిల్లాలోని సంగీపూర్ సబ్ డివిజన్ ప్రాంతమైన ఖాదూరా గ్రామంలో పోలీసులకు, గ్రామస్థులకు సంఘర్షణ జరిగింది. పోలీసులు ఆత్మరక్షణార్థం కాల్పులు జరుపవలసివచ్చింది. తత్ఫలితంగా ముగ్గురు మరణించారు, పెక్కుమంది గాయపడ్డారు. నేటిరాత్రి ఇటి పోలీసు కార్యాలయానికి చేరినవార్తలో ఈ విషయాలు వెల్లడయ్యాయి.

ఆ గ్రామంలో ఒకరి పొలంలోని ఇనపనార నంటను 100 మంది పైచిలుకు గ్రామస్థులు దొంగతనంగా కోస్తున్న సమాచారం పోలీసులకు అందింది. తోడనే వారు ఒక పోలీసు బృందాన్ని పంపారు. అన్యాయానికి పాల్పడిన గ్రామస్థులు లాఠీలు, బల్లెములతో పోలీసులతో సంఘర్షణకు దిగారు. ఒక కానిస్టేబులు తీవ్రంగా గాయపడ్డారు పోలీసుల ఆత్మరక్షణార్థం కాల్పులు జరిపారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

మంగళవారం, సెప్టెంబర్ 10

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్: కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి: 7-15 ఈమాసవుపాట: పైడిపాటి సుబ్బరామశాస్త్రి గేయం 7-20 సంగీతశిక్షణ 7-30 గీత్, భజన్: ఈశ్వరిగం, అనిత తల్వార్, హరిష్ భరద్వాజ్ 7-45 రాగమంజరి మీరా బెనర్జీ, రసూల్ ఖాన్, నారాయణరావ్ వ్యాస్, హీరాబాయ్ బరోడేకర్ 8-15 విజయవాడ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు కవులు, కావ్యాలు పోతన 12-10 ఉన్నత పాఠశాలలకు 12-30 కర్నాటక కార్యక్రమం రైల్లో నాటిక 1-00 వరదావాణి (విజయవాడనుండిరిలే) 1-30 వాద్యగోష్ఠి నిలయ విద్వాంసులు 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6 00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రసిద్ధ తాంత్రం 6-20 సుగంధసంగీత్: లక్ష్మీశంకర్, సుదాజయాల్, ఖరోలాల్ చౌధురి 6-40 నగరంలో నగర శ్రోతలకు 7-15 కన్నడ శ్రోతలకు 7-30 బి వలె 7-45 రేడియో వార్తావాహిని 8-00 శ్రోతలుకోరినపాటలు 8-30 సినిరాజు సూర్యనారాయణరాజు 8-55 నేటి ముఖ్యాంశం 9-15 ఉ. వా. 9-30 విజయవాడ వలె 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కిడిప

(252.1 మీ.)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వలె 12-10 గాలకదంబం ఎ. కె. పి. నటరాజన్ అల్‌గుడి జయరామన్ అల్‌గుడి శ్రీమతి 12-30 ఎ వలె 2-00 వాతావరణ సూచన సంగరాజు సూర్యనారాయణరాజు 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్యనందిని (విజయవాడనుండి రిలే) 7-45 ఎ వలె 9-15 భారతదేశం చైనాభూతం 9-25 విరామ సంగీతం 9-30 ఎ వలె 10-35 వాతావరణసూచన ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: ఆదిభట్ల నారాయణదాస్: కీర్తనలు 6-55 సూక్తిముక్తావళి 7-15 చతురంగం కదంబం కార్యక్రమం 7-30 విస్కోపాన్ బ్యాండ్ 8-15 దేశభక్తిగేయాలు 8-30 కవితాయని తోగారావు: ఏణ 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండిరిలే) 12-10 భారత దేశం – చైనాభూతం 12-20 గానసుధ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 పనితావాణి: స్త్రీల కార్యక్రమము 1-30 లలిత సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 సాంకేతిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 నేటి దేశం 6-20 గ్రామస్థుల కార్యక్రమం అభివృద్ధి కార్యక్రమాలు సంభాషణ 7-30 సాహిత్యనందిని సాహిత్య కార్యక్రమము 7-45 రేడియో వారా నాహిని (హైదరాబాద్‌నుండి రిలే) 8-00 పాంచజన్యం రూపకము 8-30 కల్పలత శ్రోతలు కోరినపాటలు 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం – చైనా భూతం 9-25 లలితసంగీతం 9-30 మన్నారుదాస విరామము తంజావూరు యక్షగానం 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్రార్థన గీత్ 7-00 తరుణ్ వాక్కు, 7-05 వాద్య సంగీతం 7-10 నేటి కార్యక్రమవివరణ వాతావరణసూచన 7-15 త. వా. 7-30 కుయుందె కురల్ 7-45 రేడియో కెయిరుకురల్ 7-55 విరామ సంగీతం 8-00 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 మాదర్‌విగ్విష్ స్త్రీలకు 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన గీతమంజరి 2-00 త. వా. 2-10 ఉన్నతపాఠశాలలకు 2-40 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 శ్రీరంగం ఆర్. కణ్ణన్ 6-05 ప్రాంతీయ కెయిరిళి 6-15 కెయిరి కురిప్పుగళ్ 6-20 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-15 త. వా. 7-30 చిత్రగానం 7-45 కలర్కాడ్ ఎస్. రామనారాయణ అయ్యర్ 8-55 విరామ సంగీతం 9-00 సంగీతమాల 9-15 దేశభక్తిపాటలు 9-30 పద్య నాటిక 9-45 కవిచౌలీ కేశిర్: స్త్రీయకవిత (తమిళం) 10-00 సంగీతాస్వరులు: ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్ 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 ఎ వలె 7-15 సంగీత మంజరి 7-30 ఎ వలె 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వలె 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురస్వరం 2-10 ఎ వలె 2-40 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు 6-30 కార్యక్రమ వివరణ 6-35 శ్రీరంగం ఆర్. కణ్ణన్ 7-15 పాశ్చాత్య సంగీతం 7-30 ప్రసంగం (తిరుచినుండి రిలే) 7-45 ఎ వలె 8-55 నేటి దేశం 9-15 భారతదేశం చైనాభూతం 9-30 ఆంగ్ల ప్రసంగం 9-40 విరామ సంగీతము 9-45 సంగీతాస్వరులు 10-00 ఎ వలె 10-35 ప్రసారసమాప్తి, జనగణమన.

చిన్నతరహా పరిశ్రమలకు విద్యుత్ సప్లయి రేటు మార్పు

రాష్ట్రప్రభుత్వం యోచనలు: ఏలూరులో మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య వివరణ

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, సెప్టెంబరు 5: రాష్ట్రంలోని చిన్నతరహా పరిశ్రమలకు, ఇటీవల జరిగిన విద్యుచ్ఛక్తి రేట్ల హెచ్చుదలవలన కలిగే నష్టం కూడా వచ్చేరీతిలో రాష్ట్రప్రభుత్వం సబ్సిడీ యివ్వడానికి నిర్ణయించిందని, రాష్ట్రపరిశ్రమలమంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్యగారి ఉదయం ప్రకటించారు.

అంతేగాక, చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించినంతవరకూ విద్యుచ్ఛక్తి రేట్లను అనుకూలంగా మార్చుదల చేసే విషయమై తమ శాఖకూ, రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకూ సంప్రతింపులు జరుగుచున్నవని కూడా తెలిపారు.

మంత్రి లక్ష్మీనరసయ్యగారు ఇచ్చటి హేలాపురీ ఇండస్ట్రియల్ ఎస్టేటుకు ప్రారంభోత్సవం చేసే నిమిత్తం ఈ ఉదయం వచ్చారు. ఈ సందర్భంలో ఏర్పాటు కాబడిన సభకు ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు. హాజరైన వారిలో, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాసిరెడ్డి, శాసన పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ జి. సుబ్బరాజు, శ్రీ దేసిరాజు సత్యనుబ్రహ్మణ్యం, ఆదేనిపుపాడం, శ్రీ ఎ. సర్వేశ్వరరావు, శ్రీ కొమ్మారెడ్డి నూర్యనారాయణ, శ్రీ తాడర వెంకట్రామయ్య, శ్రీ నరహంసెట్టి సూర్యనారాయణ మొదలైనవారు గలరు.

హేలాపురీ పారిశ్రామికవాడ అధ్యక్షులు శ్రీ అంపాటి రామచంద్రరావుగారు మంత్రిగారికి స్వాగతం చెప్పారు. అనంతరం వారికి స్వాగతపత్రం సమర్పింపబడింది.

ఈ సందర్భంలో, ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలశాఖ డైరెక్టరు, శ్రీ బి. ఎల్. ఓబ్లుగారు రాష్ట్రంలో పారిశ్రామిక వాడల అభివృద్ధి గురించి ఉపన్యసిస్తూ ఈ క్రింది విషయాలు తెలిపారు. రాష్ట్రంలో చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి నిమిత్తం పారిశ్రామిక వాడల పథకాన్ని ప్రభుత్వం చేపట్టిన తరువాత మొదటగా 6 పారిశ్రామిక వాడలు ఏర్పరుబడ్డాయి. వీనిఖర్చు అంతా ప్రభుత్వమే భరించి, వాని నిమిత్తం రు. 128.11 లక్షలు ఖర్చు చేసింది. అనంతరం తిరిగి కడప, చందూరాల్ బరాదిలీల వద్ద మరో రెండు పారిశ్రామికవాడలను 23.93 లక్షల ఖర్చుతో నిర్మించింది. దానితో రాష్ట్రంలో నలుమూలలా పారిశ్రామిక వాడలు నెలకొల్పవలెనన్నా ప్రజలలో తల నెత్తడంవల్ల, అట్టింటికీ స్థలం చేయడం మనదుసాయం లేకపోవడంవల్ల, రామచంద్రపురం పథకం మార్చి, స్వయం సహాయ పారిశ్రామికమండల పథకాన్నొకదానికి పిత్వం తయారు చేసింది. ఈ పథకంక్రింద పారిశ్రామిక వాడలో అన్ని పరిశ్రమలను సామాన్యంగా ఉండే ఖర్చులు, సదుపాయాలు, అనగా భూమి సేకరణ మంచినీరు, మురుగునీరు సౌకర్యాలు రహదార్లు విద్యుచ్ఛక్తి సరఫరా, పోస్టాఫీసు, బ్యాంకు మొదలైనవానికయ్యే ఖర్చులూ ప్రభుత్వం భరించేందుకూ తమ భవనాలు, యంత్రాలు మొదలైన ఖర్చులంతా పారిశ్రామికులే భరించేందుకు ఏర్పాటుచేయబడింది అయితే, ప్రభుత్వంవారే రేట్లు చేసిన ఇండస్ట్రియల్ పైపాసు కార్పొరేషన్ వద్ద నుండి మాత్రం ఈ పారిశ్రామికులు, తగు రుణసహాయం ధారాళంగా పొందే వీలుంది. ఈ పథకం క్రింద ఇప్పటికి ఏలూరు, జామాబాద్, గుంటూరు, అనంతపురం, ఆదోని, పాలకొల్లు, రాజమండ్రి, విజయనగరం, చిత్తూరు, మచిలీపట్టణాలలో పారిశ్రామిక వాడలు మంజూరయ్యాయి.

ఏలూరులోని పారిశ్రామికవాడ 1960లో మంజూరైంది. భూమి సంపాదింప జడింది. 38 మంది పారిశ్రామిక వేత్తలు జేరడానికి దరఖాస్తు చేశారు. వారిలో 13 గురి దరఖాస్తులు అంగీకరింప బడ్డాయి. 11 మంది భూమి తీసికొనుటకు ఏర్పాట్లు చేసికొన్నారు. 5 గురు తమ భవనములు నిర్మించి, యంత్రములు నెలకొల్పి, ఉత్పత్తి ప్రారంభించారు. ప్రస్తుతం ఇక్కడ వ్యవసాయిక రసాయనిక ద్రవ్యములు, అనగా క్రిమిసంహారకమందులు, పారిశ్రామిక ఖనిజములు ప్లాస్టెక్స్, గృహ పరికరములు, రంపపు పట్టాలు, రాగిలోగె, ట్రాన్సిస్టర్ లేడియోలు, ఆంప్లిఫయర్స్, నువాసను ద్రవ్యములు, అగరువత్తులు మొదలైనవి ఉత్పత్తి అవుతున్నాయి. అన్నారు—

మంత్రిగారు ఉపన్యసిస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి మీదనే కేంద్రీకరించింది అన్నారు. పెద్ద తరహా పారిశ్రామికులు వారి సంగతి వారు చూచుకోగలరు. చిన్న తరహా వారికే రక్షణ అవసరం. ఈ రాష్ట్రం నారెవరైనా సరే, ఇతర రాష్ట్రాల నుండి వచ్చినాసరే ఈలాంటివార్కి సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. భారీ పరిశ్రమలు అవసరమే. భారీ పరిశ్రమలు నెలకొల్పినవారు వానికి అనుబంధాలుగా అనేక చిన్న పరిశ్రమలు స్థాపించడానికి అవకాశం ఏర్పడుతుంది. అసలీ అనుబంధ పరిశ్రమలు లేనిదే భారీ పరిశ్రమలు కూడా తమ ఉత్పత్తి కొనసాగించలేవు. మన రాష్ట్రంలో భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ, సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ స్థాపింపబడనున్నాయి. అదీకాక, ఈ దేశంలో రస్యావారు నిర్మింపదలచిన మిగ్ విమానాలయ ఎలక్ట్రానిక్ పరికరాల ఫ్యాక్టరీ కూడా హైదరాబాదులోనే స్థాపించడానికి విన్నయించారన్నకూరు స్తింది. హిందూస్థాన్ పెన్సిల్స్‌వారు కూడా హైదరాబాదులో ఒక ఫ్యాక్టరీ పెట్టబోవుచున్నారు. రిపబ్లిక్ ఫార్జ్ అనే భారీ పరిశ్రమ మరొకటి ఏర్పాటు కానున్నది. పీటర్సుటికీ కానుసేసిన్ విస్తు సామానుల ఉత్పత్తి కోసం అనేక విస్తు పరిశ్రమలకు అవకాశం ఉంది. ఇందుకొరకు రామచంద్రపురం వద్ద ఒక పారిశ్రామికవాడ ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది వ్యవసాయ అంత లాభకరమైన వృత్తికాదు. కాన వ్యవసాయంలోనుండేవారు తమ దృష్టిని పరిశ్రమల వైపు మరల్చాలి అన్నారు.

శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ నేడు ప్రభుత్వం ఉత్పత్తి అధికం చేయమంటూంది కాని, ఉన్న పరిశ్రమలకు కనీసం రోజుకు ఎనిమిది గంటలు పనిచేసేందుకు అవసరమైన ముడిపదార్థాలైనా అందించలేక పోతోంది. ఇక ఉత్పత్తి ఎలా పెరుగుతుంది? ఉన్న పరిశ్రమలే ఈ స్థితిలో ఉంటే కొత్త పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు ఎలా వస్తారు అని ప్రశ్నించారు. పారిశ్రామిక నేతలు, తమ కమిటీలైన రైతుసంఘాలు, ఎమ్మెల్యేలూ ఇట్టి విషయాలు మొదలైనవాని నిమిత్తం ఢిల్లీ కుటుంబాలు అధికార్థ చుట్టూ రెలిగి, అధికంగా కాలమూ ద్రవ్యమూ వ్యయం చేసుకోవలసి వస్తోంది. ఈ పని అంతా విస్తు పరిశ్రమల కార్పొరేషన్‌వారు, స్థానికోద్యోగులు తమ పనిగా భావించి చేసిపెట్టాలి. ఆ నాడే పారిశ్రామికులకు నిజమైన సహాయం చేసినట్లౌతుంది అన్నారు.

శ్రీ నిత్యోత్సవశర్మగారు కూడా మాట్లాడారు. పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ కె. పి. రావు వందన మర్పించారు. పారిశ్రామికవాడవారుమంత్రికి విందు చేశారు.

అనారోగ్యకరమైన అనంతపురం

పందులబెడద: మున్సిపల్ వార్డుల హెచ్చింపు

అనంతపురం, సెప్టెంబర్ 5: మున్సిపల్ కౌన్సిలర్లలోనూ, జనాధారణ్య ఇరిగిన కొద్దీ అనంతపురం పట్టణము అనారోగ్యకరము, దుర్గంధపూరితమై కృషితమై పోవుచున్నది. చెత్త చెదారము పడి వీధులలో నాలుగయిదు రోజులు అట్లే నిల్వపడి ఉంటున్నది. దీనికి తోడు పందులు గుంపులు గుంపులుగా రాత్రిం బగళ్లు తిరుగుతూ ఈ చెత్త చెదారాన్ని వీధి అంతట్నూ చిమ్ముచూ, రోడ్లంతా తరుగా మలమూత్రాలు విసర్జించుచున్నవి. ముఖ్యముగ పట్టణ మధ్యభాగము, కమలానగరు ఈ దుస్థితికి లోనైనవి. ఫలితంగా దోమలు ఎక్కువయ్యాయి.

పట్టణము అభివృద్ధి చెందుటచే మున్సిపల్ వార్డుల సంఖ్యను 21 నుండి 28కి, స్పెర్ సంఖ్య 24 నుండి 32కు పెంచడమైనది. వార్డుల విభజన చేయుటకు పురపాలక సంఘం వారు ఇటీవల శ్రీ పప్పూరి రామాచార్యులు, శ్రీ బి. గోపాలకృష్ణ, శ్రీ దేవరాజయ్య చెటి గార్లతో ఉపసంఘమును నియమించారు.

(స్వ. వి)

సాంస్కృతిక కోత్సవాలు

గుంటూరు, సెప్టెంబరు 3: గుంటూరు హిందూ కళాశాల విద్యార్థిసంఘ సాంస్కృతిక కోత్సవాలు యిక్కడ యిటీవల అతి వైభవంగా జరిగాయి. ఆకాశవాణి విజయవాడ కేంద్రం అసిస్టెంటు డైరెక్టరు శ్రీ సేన్ గుప్త యీ ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ భారతీయ సంస్కృతి ఒక త్రివేణీ సంగమం అన్నారు. అనాదిగా వస్తున్న వైదిక సంస్కృతి మహమ్మదీయుల రాకతో ఇస్లాం సంస్కృతితో కొంత సమ్మిళ

యు.పి.ముఖ్యమంత్రిగా త్రిపాఠి?

పోటీకి ప్రత్యర్థివర్గం సన్నాహం

21 న కామరాజు సమక్షంలో ఎన్నిక

లక్నో, సెప్టెంబరు 7 యు. పి. శాసన కాంగ్రెసు సెప్టెంబరు 21వ తేదీన కొత్త నాయకుని ఎన్నుకుంటుంది. ఈ సందర్భంలో 8 మంది మాజీమంత్రుల శిబిరం నేడు చాలా పటిష్టంగా ఉన్నది.

రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు నేడు ఢిల్లీ మండి ఇచ్చారు. ప్రధాన కార్యదర్శి శ్రీ బవాట్టిదత్, మాజీ ఆరోగ్య మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి శ్రీ జైన్‌ను కలుసుకున్నారు.

ప్రత్యర్థివర్గం వారి అనుయాయులు, అనేక సమావేశాలను జరిపారు. ఎన్నిక తప్పని పక్షం ఆయేసమయంలో పార్టీనాయకత్వానికి ఒక అభ్యర్థిని నిలబెట్టటానికి వారు నిర్ణయం తీసుకున్నారు.

నాయకపదవికి శ్రీ కమలాపతి త్రిపాఠి పేరును ఆమోదిస్తున్నట్టు ప్రత్యర్థివర్గానికు సన్నిహితులైనవారి ద్వారా తెలుస్తున్నది. అయితే అధికార ప్రకటనేదీ వెలువడలేదు.

సెప్టెంబరు 21వ తేదీన తాము లక్నో వెళ్తామని మద్రాసు ముఖ్యమంత్రి నేడు ఉదకమండలంలో సి. ఎల్. ఐ. విలేకరికి వెల్లడి చేశారు.

యు. పి. శాసనకాంగ్రెసు కొత్తనాయకుని ఎన్నికవే సమయంలో శ్రీ కామరాజ్ హాజరుకావాలని కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల మండలి నిశ్చయించింది.

పంజాబ్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

కమ్యూనిస్టుల సంకల్పం

చండిగర్, సెప్టెంబరు 7: పంజాబ్ విధాన సభలోని కమ్యూనిస్టువర్గం సెప్టెంబరు 9 నుండి ప్రారంభమయ్యే సభ శీతాకాల సమావేశంలో శ్రీ కైరాన్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించనున్నది. ఈ విషయాన్ని కమ్యూనిస్టుపార్టీ తాలూకు పంజాబ్ రాష్ట్రసంఘం కార్యదర్శి శ్రీ జవ్వార్‌సింగ్ మల్హోత్రా నేడు పత్రికా ప్రతినిధులకు వెల్లడి చేశారు.

రాష్ట్రప్రభుత్వంలోని అవినీతి, అవినీతి లోక్యం ఈ తీర్మానంలో ప్రధానాంశాలుగా ఉంటాయి. ఒకవైపున కేరు విషయంలో మధ్యవర్తిత్వం యిచ్చి తీర్పు రాష్ట్రప్రభుత్వం యొక్క అనుచిత వర్తనను బాహాటంగా ఎత్తి చూపిస్తున్నదని వారు తెల్పారు.

తీర్మానంలో పేర్కొనే యితరవిషయాలు నమ్మల పెరుగుగల, కమ్యూనిస్టు డెటినూల్ విడుదలకు సంబంధించిన విషయాలు.

సభలో 9 మంది కమ్యూనిస్టులు ఉన్నారు. ప్రస్తుతం వారలో నలుగురు జైల్లో ఉన్నారు.

అవిశ్వాసతీర్మానం విషయంలో కమ్యూనిస్టువర్గం ఇతర ప్రతిపక్షాల సహాయాన్ని అభ్యర్థిస్తుందని శ్రీ మల్హోత్రా తెల్పారు.

శ్రీ దయాళ్ ఎన్నిక

కొత్తగా వ్యవస్థీకరించిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునిగా శ్రీ భగవత్ దయాల్ వీక్‌గ్రీసుంగా తిరిగి ఎన్నుకోబడినట్టు ప్రదేశ్ ఎన్నికధ్యోగి శ్రీ రాధారమన్ నేడు ప్రకటించారు.

కాశ్మీర్ ప్రధాని బక్షీ రాజీనామా

జాతీయ సమాఖ్య కార్యవర్గం ఆమోదం

శ్రీనగర్, సెప్టెంబరు 7: ప్రధాన మంత్రి పదవికి రాజీనామా ఇవ్వాలని బక్షీ చేసుకున్న నిర్ణయాన్ని జమ్మూ-కాశ్మీర్ జాతీయ సమాఖ్య కార్యవర్గం నేడు ఎంతో అయిష్టంతో, తీవ్ర సంతాపంతో నిర్ణయాన్ని ఆమోదించింది.

కార్యవర్గం వాయిదాలేకుండా పగలు సమావేశమవుతున్నది. ఉపసంఘం రచించిన తీర్మానాన్ని కార్యవర్గం ఆమోదించింది. తర్వాత రాజీనామా విషయాన్ని చర్చించింది.

రాజీనామా యిచ్చినప్పటికీ శ్రీ బక్షీ సలహాలు, మార్గదర్శకత్వం రాష్ట్రానికి అందుతూనే ఉండాలని కార్యవర్గం తన తీర్మానంలో కోరింది.

కామరాజ్ పథకాన్ని జమ్మూ-కాశ్మీరు రాష్ట్రానికి వర్తింపజేయవలసిన అవసరం కనబడకపోయినా తీర్మానం పేర్కొన్నది. శ్రీ బక్షీ సామర్థ్యానికి కోర్కు అర్పించింది.

కేరళలో కమ్యూనిస్టుల అవిశ్వాస తీర్మానం

త్రివేండ్రం, సెప్టెంబరు 7: శ్రీ శంకర్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని లేవదీస్తున్నట్టు కేరళ శాసనసభలో కమ్యూనిస్టు వర్గం నోటీసు యిచ్చింది.

సెప్టెంబరు 11 (రేపటి) సభ రెండు వారాల సమావేశం ప్రారంభమవుతుంది. ఆరోజున తీర్మానానికి అనుమతి యిచ్చేది, లేనిది సభ పరిశీలిస్తుంది. తీర్మానంపై చర్చ జరగటానికి అనుమతి లభించాలంటే దానికి కనీసం 20 మంది సభ్యుల మద్దతు ఉండాలి.

తీర్మానాన్ని కమ్యూనిస్టువర్గం ఉపసంహరించుకుంటే శ్రీ సి. అచ్యుతమీనన్ ప్రతిపాదిస్తారు.

సభ రెండువారాల సమావేశాలలో కేరళ ప్రభుత్వోద్యోగుల (దర్యాప్తులు) బిల్లు, పరిశ్రమల బిల్లుకు కేరళ ప్రభుత్వ సవరణలు చట్టం వర్తింపు (కేరళసవరణ)బిల్లు, కేరళ పంచాయతీల (సవరణ) బిల్లు, వేతనాల చెల్లింపు (కేరళ సవరణ) బిల్లు పరిశీలించి, బిడతాయి.

ఆడంబర వ్యతిరేక సత్యాగ్రహం

శ్రీ గోరా ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 7: మంత్రుల ఆడంబరములకు శ్రీ గోరా, ఆయన అనుచరులు సత్యాగ్రహము ప్రారంభించి నేడు మూడవ రోజు జరుగుతోంది

ఇప్పుడున్న నివాసమునుండి చిన్నఇంటికి మారాలని నిశ్చయించుకున్న తరువాత ఆయన ఉద్దేశ్యము ఏమైనా మారిందేమో వివరణ కోరుతూ ముఖ్యమంత్రికి లేఖ వ్రాయనున్నట్లు పత్రికాప్రతినిధులకు శ్రీ గోరా చెప్పారు.

రెండునెలల క్రిందటనే తమ నివాసమును ప్రధానకార్యదర్శి ఖాళీచేసే ఇంటికి మార్చాలని నిశ్చయించుకున్నట్లు అయితే గోరా పుత్రరత్నము వచ్చి నతరువాత మనస్సు మార్చుకున్నట్లు 5 వ తేదీన ముఖ్యమంత్రి పత్రికా ప్రతినిధులతో చెప్పినవిషయం విదితమే.

నిజంగా ఇలు మారదలచుకుంటే ఆవిషయం తెలుపుతూ నాకు వ్రాయవుండవచ్చని లేదా, తాము కలుసుకున్నప్పుడు తెలిపివుండవచ్చనీ శ్రీ గోరా అన్నారు.

చిన్నఇంటికి మారదలచుకున్నట్లు ముఖ్యమంత్రి చేసినప్రకటన బాగానేవుందికాని నా పుత్రరత్నము చూసినతరువాత మనస్సు మారినట్లు చెప్పిందువల్ల పరిస్థితి క్లిష్టమైనదన్నారు.

"ఆయన మనస్సు మార్చుకుంటే మేము ఇతరరూపాల్లో సత్యాగ్రహము గూర్చి ఆలోచించవలసివుంటుంది. అభిప్రాయం మారకపోతే వారు ఆ విధంగా ప్రకటన చేయవచ్చును" అని ఆయన అన్నారు.

రోజూ గ్రీన్‌పార్కు ముందు సభజరిపి సత్యాగ్రహ ఉద్దేశ్యాలను వివరించాలని సత్యాగ్రహులు సంకల్పించారు.

ముఖ్యమంత్రి 9 వ తేదీన తిరుపతినుంచి తిరిగివస్తారు.

సంస్థానాధీశ్వరుల భరణాలు

రద్దుచేయగోరుతూ భూపేశ్ గుప్తా బిల్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6: మాజీ సంస్థానాధీశ్వరులకు ఇచ్చే భరణాలను రద్దు చేయటానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించటానికి శ్రీ భూపేశ్‌గుప్తా తెచ్చిన బిల్లు నేడు రాజ్యసభ చర్చకు తీసుకొన్నది.

బిల్లును ప్రతిపాదిస్తూ శ్రీ గుప్తా అన్నారు. ప్రభుత్వం ఈ భరణాల విషయమై సంస్థానాధీశ్వరులతో చేసుకొన్న ఒప్పందాన్ని పవిత్రమైనదిగా భావించక్కర లేదు. దేశహితంకోసం దానిని రద్దుచేయవచ్చు. దేశంకోసం ప్రాణాలర్పించిన వివేకరుల కుటుంబాలు దారిద్ర్యంలో అల్లాడుతూంటే, దేశంకోసం విలాసజీవితాలు గడిపిన కొద్దివారికి పెద్దపెద్ద మొత్తాలు ముట్టజెప్పటం విచారకరం. వీటిని రద్దుజేస్తే ప్రజలలో గొప్ప సంతృప్తి కూడా కనిపిస్తుంది. మాజీ సంస్థానాధీశ్వరులంతా వారి వారికిగల స్థిర చరాస్తులేమిటో వెల్లడించేటట్లు చేయాలి. వారివద్ద పడివున్న ధనరాసులను ఉత్పాదనకార్యాలకు వినియోగించాలి

285 మంది మాజీసంస్థానాధీశ్వరులకు సగటున 5 లక్ష 6 కోట్ల రూపాయలు ముడుతున్నాయి. ఇంతవరకూ 80 కోట్ల రూపాయలు చెల్లించబడినాయి. సజావుగా వాటికుంటే దరికంటే ఎక్కువ, 50 లక్షలు ముడుతున్నది. అదికాక ఆయనవద్ద తీసుకొన్న భూములు, భవంతులు మొదలైనవన్నిటికీ అంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరొక 25 లక్షలు చెల్లిస్తోంది. కాలాన్నుగుణంగా ఎన్నోసార్లు విధానాలను మార్చుకున్న ప్రభుత్వం ఈ విషయంలో కూడా మార్చుకు వెనుదీయరాదు. చర్చ తర్వాత కొనసాగుతుంది.

సోవియట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ ఇటీవల యుగోస్లావియాలో పర్యటించిన సందర్భంలో మార్షల్ ఇండిసమీపాన కొలనులో చేపల వేట జరిపారు. తను గాలంవేసి పట్టుకున్న చేపను, శ్రీ క్రుశ్చేవ్ గర్వంగా చూస్తున్న దృశ్యం.

పట్టణాభివృద్ధి పథకాలకు ఇతోధిక కేటాయింపులు

స్థానికస్వపరిపాలన కేంద్రమండలి, పట్టణాభివృద్ధి మంత్రుల సమిష్టి సమావేశం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: నానాటికి హెచ్చుతున్న పట్టణాభివృద్ధి అవసరాలను తీర్చేందుకు నాలుగవ పంచవర్ష ప్రణాళికలో పట్టణాభివృద్ధి కార్యక్రమాలకు ఇతోధికంగా కేటాయింపులు జరగాలని, నిన్న ఇక్కడ ఏర్పాటైన స్థానిక స్వపరిపాలన కేంద్రమండలి, పట్టణ, గ్రామీణ పథకాలమంత్రుల సమిష్టి సమావేశం విజ్ఞప్తి చేసింది.

పట్టణాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయ గలిగేందుకు, వాటికోసం స్థానిక ఆర్థిక వనరులను అదనంగా సేకరించే అవకాశాలు కల్పించేందుకు పెట్టుబడిసంస్థ నొకటి ఏర్పాటుచేసే విషయం పరిశీలించవలసిందని సమావేశం కేంద్ర ఆర్థికశాఖను కోరింది.

పట్టణాభివృద్ధి పథకాల పరిశీలనకార్యక్రమం నిర్వహణకుగాను ప్రతిరాష్ట్రంలోనూ చంక్రమణవిధి నొకటి నెలకొల్పాలన్న తీర్మానాన్ని సమావేశం ఆమోదిస్తూ, ఈ సందర్భంలో ఆర్థికశాఖతో సంప్రదించి తగు పథకాన్ని ఒకటి రూపొందించవలసిందిగా కేంద్ర ఆరోగ్యశాఖను అర్థించింది.

పురపాలక సంఘాలలో పని చేస్తున్న, ఆరోగ్య, ఇంజనీరింగ్, పట్టణాభివృద్ధిసిబ్బంది కోసం రాష్ట్రశాఖ నొకటి ఏర్పాటు చెయ్యాలని సమావేశం సిఫార్సు చేసింది. దీనివల్ల పురపాలక సంఘాలలో పనులు నిర్వహించేవారి సమర్థత పెరుగుతుందనీ, ప్రస్తుత పరిస్థితులలో మంచి అర్హులు కలవారెవరూ ఈ సంస్థలలో పని చెయ్యడానికి రావటం లేదనీ పేర్కొన్నది.

ప్రజారోగ్య ఇంజనీరును కొత్తగా ఏర్పాటైన అఖిలభారత ఇంజనీర్ల శాఖలోగాని, లేక అఖిలభారత ఆరోగ్యశాఖలోగాని చేర్చాలని కూడా సమావేశం సిఫార్సుచేసింది, ఇది సాధ్యంకాకపోతే అఖిలభారత స్థాయిలో ప్రజారోగ్యశాఖ నొకటి నెలకొల్పాలని సూచించింది.

స్థానికసంస్థల సిబ్బందికి శిక్షణ ఇచ్చేవిషయం పెక్కు ఇతరచర్యలను కూడా సమావేశం సిఫార్సుచేసింది.

ద్రవరూపంలో పాలు నిల్వఉంచే పద్ధతి

భారతీయుని పరిశోధన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: పాలను సహజస్థితిలో నిల్వఉంచేక్రొత్త పద్ధతిని భారతీయ యువ శాస్త్రజ్ఞుడు శ్రీ మీర్ అంజాద్‌కాజ్మీ కనిపెట్టారు.

ఈ పద్ధతిని భారత్‌లో, పెక్కు విదేశాల్లో పేటెంట్ చేసినట్టు చట్టబద్ధమైన సమాచారం తెలుస్తున్నది. దీనిపేరు 'పైజియో పాక్' దీనితో పాలను గడ్డకట్టుకు నీట్టు చేయకుండా, నిల్వఉంచే వస్తువులను రసాయనిక వస్తువులను ఉపయోగించకుండా పాలను దీర్ఘకాలం నిల్వచేయవచ్చును. ఈ విధంగా నిల్వచేసిన పాలు తాజాగా ఉంటాయి. రుచి తదితర లక్షణాలు ఎంతమాత్రం చెడిపోవు. శరీరానికి సత్తువయిచ్చే లక్షణంకూడా ఎంతమాత్రం తగ్గదు,

ఈ పద్ధతిని పశ్చిమపాలంటే ద్రవరూక అభిలాషిని నిల్వచేయటానికి కూడా ఉపయోగించవచ్చునని ఈ శాస్త్రజ్ఞుడు తెల్పుతున్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు విమానదళంలో కమిషన్లు

రు 400 వేతనంతో పైలట్ హోదా: ప్రభుత్వ పథకం వివరాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: దేశంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో చివరసం వత్సరం చదువుతున్న విద్యార్థులలో కొంతమందిని ఎన్నికచేసి వారిని వైమానికదళం అధికారులుగా నియమించే పథకాన్ని ప్రభుత్వం రూపొందించిందని తెలుస్తున్నది.

ఈ పథకం క్రింద దేశంలోని 60 పైచిలుకు సాంకేతిక శిక్షణాసంస్థలు వస్తాయి.

విద్యార్థుల ఎన్నికకు ఉన్నత విద్యావాధికారులు నాయకులుగాకల ప్రత్యేక ఎన్నికబృందాలు వివిధ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించటం ప్రారంభించారు. తన సంస్థలోని విద్యార్థులలో కొందరిని ఆ ప్రిన్సిపాల్ సిఫార్సుచేస్తారు. ఈ పథకంవల్ల ఆ విద్యార్థులు చదువుకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఏర్పాటుచేశారు.

వైమానికబృందం ప్రాథమిక ఎన్నిక జరిపిన తర్వాత ఆ విద్యార్థులను ఒక వైమానిక ఎన్నికమండలి ఇంటర్వ్యూ చేస్తుంది. ఆదుగోనెగ్గినవారు, వైద్యరీత్యా తగు అర్హతలు కలవారికి విమానదళ అధికారి హోదాలో ఉద్యోగం యిస్తారు: వారికి నెలకు రు 400 జీతం యిస్తారు. వారు చదువులు సాగిస్తూనే ఉంటారు.

విమానదళానికి చెందిన నాలుగు సాంకేతిక శాఖల్లో వారికి ఉద్యోగాలనిస్తారు. అవి మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఆయుధాలు, సంకేతాల శాఖలు.

పట్టభద్రులైన తర్వాత ఈ విద్యార్థి అధికారులు బెంగుళూరులోని వైమానిక శిక్షణా కళాశాలలో ప్రత్యేక శిక్షణను పొందుతారు. ఈ శిక్షణ 6 నెలలపాటు యువకుడుగుంది. తర్వాత వారికి విమానదళ అధికారి హోదాను ఖాయంచేసి భారత విమానదళంలో ఖాయపు పదవులనిస్తారు.

ఆక్రాలో శ్రీమతి విజయలక్ష్మి

ఆక్రా, సెప్టెంబర్ 7: శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు ఇక్కడ భారత హైకమీషనర్ జె. సి. దాకర్ ఘనంగా విందుచేశారు.

శ్రీమతి విజయలక్ష్మి గత మూడు వారాలుగా అధ్యక్షుడు నుకుమాలో చర్చలు జరిపి ఈ రాత్రి లాగోస్‌కు బయలుదేరుతున్నారు. అక్కడ ఆరు సమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారు.

నిర్బంధపు డిపాజిట్ పథకం సవరణకు ప్రభుత్వాలోచన

పార్లమెంటు కాంగ్రెస్ కార్యవర్గసభలో టి. టి. కె. సూచన: ఇతరత్రా పొదుపును ప్రోత్సహించే మార్గాలపరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

నిర్బంధ డిపాజిట్ పథకాన్ని అమలుచేయటంలో ఇంతవరకూ కలిగిన అనుభవం దృష్ట్యా ఆ పథకాన్ని సవరించే విషయం ఇప్పుడు పరిశీలనలో ఉన్నది కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు పార్లమెంటు కాంగ్రెసుపార్టీ కార్యవర్గ సమావేశంలో ఈ సంగతి చెప్పినట్లు తెలిసింది.

సమావేశంలో నిర్బంధ డిపాజిట్ పథకాన్ని గూర్చి చర్చించటమని అధికారరీత్యా ప్రకటన వెలువడినా, ఆ పథకాన్ని గ్రామసీమలలో అమలు చేస్తే ఎదుర్కోవలసివచ్చే చిక్కులను కొందరు సభ్యులు పేర్కొన్నారని తెలియవచ్చింది. అంతేకాక ఈ పథకం మూలంగా కాంగ్రెసుపార్టీ అప్రతిష్టపాలు అవుతోందని కూడా వీరు చెప్పారట.

ప్రజలలో పొదుపు చెయ్యాలనే అలవాటును పెంపొందింపచెయ్యడానికి మరొక మార్గమేదీ లేదని చెబుతూ మరి కొందరు సభ్యులు ఈ పథకాన్ని బలపరచారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోపన్యాసంచేస్తూ, ప్రభుత్వం ప్రకటించిన ఏ విధానంపై చర్చ జరిపినా, అది ప్రభుత్వ విధానమనీ, ఏకక్షం మంత్రి విధానం కాదనీ జ్ఞాపకం ఉంచుకొనటం అవసరమన్నారు.

ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని యావత్తు పరిశీలిస్తోంది కాబట్టి, సవివరంగా చర్చ జరుపవలసిన అవసరత లేదని సమావేశం నిర్ణయించింది.

స్వర్ణనియంత్రణ విధానంగూర్చి, నిర్బంధ పొదుపు పథకం పనిచేస్తున్న పద్ధతిని గూర్చి కార్యవర్గం చర్చించిందని పి. టి. ఐ. విలేఖరి తెల్పుతున్నాడు. నిర్బంధ పొదుపు పథకాన్ని, రైతులకు, పట్టణాలలో అస్థిపాస్తులు ఉన్నవర్గానికి, అమ్మకం పన్ను చెల్లింపుదారులకు వర్తింపజేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వాల వ్యాఖ్యలకోసం కేంద్రం ఇంకా ఎదురు చూస్తూనే ఉన్నదని సమావేశానికి తెల్పారట. ఈ పథకాన్ని ఈ వర్గాలవారికి ఇంకా వర్తింపచెయ్యలేదు.

పథకాన్ని ఈ వర్గాలవారికి విస్తరింపజేసే అవసరమయ్యే సిబ్బంది, ఖర్చు చేయనవసిచ్చే డబ్బుదృష్ట్యా కలిగే ఇబ్బందులను పెక్కు రాష్ట్రాలు పేర్కొన్నాయని తెలిసింది.

టి. టి కె-భట్టాచార్య సమాలోచనలు

దేశ ఆర్థికవ్యవస్థ అభివృద్ధికి దోహదకరం కాగల పలురకాల చర్యలను శ్రీ కృష్ణమాచారి పరిశీలిస్తున్నారని తెలియవచ్చింది.

గత రెండు రోజులలో ఆయన, రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ సి. సి. భట్టాచార్యతో పెక్కు విషయాలపై చర్చలు జరిపారు. ప్రస్తుత అభివృద్ధిదశలో ఆర్థికవ్యవస్థ అవసరాలకు తగ్గట్టుగా దేశంలో ఉన్న పరపతి సదుపాయాలను ఇతోధికంగా వినియోగించుకునే మార్గాలను గూర్చికూడా వీరు సమాలోచనలు జరిపారని తెలిసింది. కార్మికుల వేతనాలు పెరిగినందువల్లనూ, కొత్త పరిశ్రమలు అనేకం నిర్మాణమవుతున్నందువల్లనూ దేశంలో పరపతి సదుపాయాల అవసరత హెచ్చింది. ప్రజలలో బ్యాంకింగ్ అలవాటును పెంపొందింపజేసే చర్యలు ఇప్పుడు పరిశీలనలో ఉన్నాయని తెలిసింది. ఈ చర్యలవల్ల ప్రజలు తాము కూడబెట్టుకున్న ధనం బ్యాంకులలో దాచుకుంటే, ఆ సంస్థలు అభివృద్ధి కార్యక్రమాలకు పెట్టుబడి పెట్టగలుగుతాయి.

ఆర్థికమంత్రి దృష్టిని ఆకర్షిస్తున్న లక్షణ సమస్యలలో ధరలరేట పెరుగుదల, నిర్బంధ డిపాజిట్ పథకంవల్ల ఇప్పుడు జీతాలలో కోతలు భరించవలసి వస్తున్న స్వల్పదాయపర్యాలవారి ఇబ్బందులు ప్రధానమైనవి. ఈ సమస్యలను కూలంకషంగా పరిశీలించవలసిందని శ్రీ కృష్ణమాచారి తమ శాఖను ఈవరకే కోరారు. ఏ ఏ రకమైన పరోక్ష పన్నులు పెరగటం జీవనవ్యయం అధికం కావటానికి ప్రధాన కారణం. దేశరక్షణ, అభివృద్ధి కార్యక్రమాలకు అత్యంత అవసరమైన ఆదాయాన్ని ఆశించి కోల్పోవలసిన అవసరం లేకుండానే ఈ పరోక్ష పన్నులను సహేతుకమైన ప్రాతిపదికపై సవరించే విషయం ఆర్థిక మంత్రి ఆలోచిస్తున్నారని తెలియవచ్చింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి రెండు మాసాలలో ఆదాయం ఆశించినదానికంటే కొద్దిగావెక్కువగానేఉంటోందని అధికారవర్గాల ద్వారా తెలిసింది. ఆదాయం పెరిగింది కాబట్టి స్వల్పమైన నష్టాలను ఏమైనా చేయవచ్చునేమో తెలుసుకునేందుకు ఆర్థికశాఖ పరిశీలిస్తోంది.

ప్రత్యక్ష పన్నుల విషయంలోకూడా ఏమైనా కొన్ని ఆకర్షణలు కల్పించి, అట్టే ఆదాయం కోల్పోవకుండా చేయగలిగితే ఆర్థికవ్యవస్థను అభివృద్ధిని ప్రోత్సహించే ఆదాయాన్ని కూడా ఆశించవచ్చని ఆర్థికశాఖ భావిస్తోంది.

ఆర్థిక సమస్యలలో కొన్ని సవరణలు సూచిస్తూ శ్రీ కృష్ణమాచారి పార్లమెంటు శీతకాలం సమావేశంలో ఒక ప్రతిపాదనచేసే అవకాశంకూడా లేకపోలేదు.

లాడ్జింగ్ హౌస్‌లో ఒకరి మృతి

కాకినాడ, సెప్టెంబరు 8: ఇక్కడ 'వసంత విహార్ లాడ్జింగ్ హౌస్'లో దిగిన అనిశెట్టి వీరరాజు అనే వ్యక్తి నిన్న తెల్లవారుఝామున 3 గంటల తరువాత చనిపోయాడు వీరరాజు అర్ధరాత్రి తరువాత లాడ్జింగ్‌హౌస్‌లో దిగాడట. వాంతులు అవటము మొదలైనవి, ఆ తరువాత వీరరాజుకు ఫిట్స్‌వచ్చి, శరీరమంతా తీవ్రంగా మెలికలు తిరిగి చనిపోయాడట. శ్రీ వీరరాజుది రాజమండ్రి దగ్గరి ఒక గ్రామమని తెలుస్తోంది. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ.వి.)

సైగాన్‌లో 200 మంది బౌద్ధుల అరెస్టు

సైగాన్, సెప్టెంబరు 7: ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు ప్రారంభించగా, పోలీసులు వారిలో దాదాపు 200 మందిని అరెస్టుచేశారు.

ప్రకటన

ఫతే మైదాన్ రాఖీ ప్రదర్శన

తేదీ 20 సెప్టెంబరు 1963

సాయంత్రం 5 గంటలకు

ఫతే మైదాన్ గ్రౌండ్స్, హైదరాబాద్ నందు జరుగబడును.

ఎం. ఎస్. అప్పాచి,
సెక్రెటరీ, ఎ.పి.ఎస్.సి. రాఖీ కమిటీ, హైదరాబాద్-1. (ఎ.పి.)

ఏజంట్లు కావలెను

ఖమ్మంలోని ప్రతి పల్లాలుండునూ, జిల్లా ఏజంటుగానీ, సిటీ ఏజంటుగానీ, పట్టణ ఏజంటుగానీ, 31 శాతం ప్రత్యేకించిన మా 'టాన్‌సినాల్' 'నాస్టినాల్' బంగారుమెడల 'సర్వీటు' మాత్రలు మొదలైనవి కమీషనుపై అమ్ముటకు డిపాజిట్లు కట్టు ఏజంట్లు కావలెను. దరఖాస్తులు – డా॥ డి. అప్పారావు, L.I.M (Regd) టాన్‌సినాల్ లేబొరేటరీ (Phone No. 331929) 53, గోపిందప్ప నాయుడు రోడ్, మద్రాసు-1 కు 30-9-1963 లేటరోగా పంపవలెను.

తెలుపు ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును

స్టాకిస్టులు: మాంగిలాల్ హన్సిలాల్, విజయవాడ

అన్ని పెద్ద దుకాణాలలో లభించును.

నిర్మించువారు: ఫేన్సీ కార్పొరేషన్ లిమిటెడ్, 16, అబోలా స్ట్రీట్, బొంబాయి-1.

టోకో వ్యాపారులు: ఎంబ్రాయిడరీ మార్ట్, ఎమ్. జె. మార్కెట్, బొంబాయి-2.

మీ శిరోజములకు క్రొత్త శోభ

స్వస్తిక్

పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్

శిరోజముల మృదువుగాను పొగరుగాను వుంచుతుంది



కొద్దిగా స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్‌ను శిరోజాలకు రాసుకోండి. శిరోజములను మీరు బాగాదువ్వి విరబోసుకోండి; మధ్యలోగముపైకెత్తి మరిపెట్టి నీటిలా ప్రక్కకు తుడుచుకోండి. మిగతా రెండుభాగములను అడ్డుగా ఆ తుడ్డు తుడ్డూ రెండువైపులా తుడుచుకోండి ఆలంకార వస్తువులతో ఆ తుడ్డును శృంగారించండి. తుడ్డు క్రిందివైపు నొక్కకోగముపై నున్నవరకో, మృదువైన శిరోజములకు పూర్తిగా అందమైన స్టయిల్ సమకూరుతుంది.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి.

స్వర్ణనియంత్రణ విధానములు

(నిన్నటి తరువాయి)

శ్రీ

ఆర్. బి. షినాయ్

ప్రతి దొంగ రవాణాదారు భీమాసాందితే, అదృష్టంతో అవసరం లేకుండానే, దొంగరవాణా చేసిన ప్రతి 100 తులాల స్వర్ణంలోను 10 తులాలు భీమా ప్రీమియంకు, 16 తులాలు రవాణా ఖర్చుకు పోగామిగిలిన 74 తులాల నికర లాభం కింద దొంగ రవాణాదారుకు మిగులుతుంది.

1878 నాటి సముద్ర కస్టము చట్టం ప్రకారం, అనుమానంమీద పోలీసులు స్వర్ణాన్ని పట్టుకుంటే, వారు కోర్టువారి ముందు తాము పట్టుకున్నది దొంగ రవాణా స్వర్ణమని రుజువు చేయవలసి ఉంది. ఇలా వారు నిరూపించలేనప్పుడు ఆ స్వర్ణాన్ని దానికి సంబంధించిన వారికి అప్పగింత పెడతారు. వారిని విడుదల చేస్తారు. ఈ ఏర్పాటువల్ల తాము జాగ్రత్తగా కాపలా కాయడానికి దొంగ రవాణాలను నిరోధించడానికి చిక్కులు కలుగుతున్నవని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు. దీనితో సముద్ర కస్టము చట్టాన్ని సవరించి, స్వర్ణం ఎవరినుంచి పట్టుకున్నారో, వారే అది దొంగ రవాణా స్వర్ణం కాదని రుజువు చేసుకొనవలసిన ఏర్పాటు చేశారు. దీనివల్ల స్వర్ణాన్ని కలిగివున్నవారు అది దొంగ రవాణా వరుకు కాదని కోర్టులో రుజువు చేసుకొనవలసి ఉంటుంది. ఇలా చట్టబద్ధమైన ఏర్పాట్లు మార్చువేసినందున స్వర్ణ వ్యాపారుల సివిల్ హక్కులు కుంచించబడినవే కాని కలిగిన ఫలితమేమీ లేదు. స్వర్ణానికి మార్కెట్‌లో ఉన్న ధరకు, దేశానికి చేర్చేవరికి కాగల ఖర్చుకు మధ్య పెద్ద వ్యత్యాసం ఇంకా ఉన్నందున, దొంగ రవాణా అనేది ఈ చర్యవల్ల కూడా ఆగిపోలేదు.

ఖర్చుడు మన దృష్టిని స్వర్ణం దిగుమతికి పెట్టుబడులు ఎలా పెడతారనే దానిమీదికి ప్రసరించాలి. రిజర్వు బ్యాంకువారు జరిపిన పరిశోధనవల్ల పర్వ్యా సింధుశాఖ ప్రాంతాలలో భారత కరెన్సీ చెలామణి ఉన్నందున స్వర్ణం దిగుమతికి పెట్టుబడులు లభ్యమవుతున్నట్లు తెలియవచ్చింది. స్వర్ణాన్ని భారతదేశంలో రూపాయలలో విక్రయించి, తద్వారా లభించిన కరెన్సీ నోట్లను దేశంనుంచి దొంగతనంగా బయటకు తీసుకుపోయి, పర్వ్యా సింధుశాఖ ప్రాంతాలలో స్వర్ణం కొనడానికి వినియోగిస్తున్నారు. ఇలా పర్వ్యా సింధుశాఖ ప్రాంతాలకు చేరిన భారత కరెన్సీనోట్లు, స్థానికావసరాలకు మించినప్పుడు, అక్కడి బ్యాంకులలో నిల్వ పడుతున్నవి. అక్కడి బ్యాంకులు ఆ కరెన్సీ నోట్లను భారత రిజర్వు బ్యాంకికి అందజేసే, వాటి మూల్యానికి తగిన విదేశ (ద్రవ్యాన్ని తీసుకుంటున్నవి. దాని అర్థం ఏమంటే, పర్వ్యా, సింధుశాఖ ప్రాంతాలలోని బ్యాంకుల ద్వారా స్వర్ణం దొంగ రవాణాకు అవసరమైన సొమ్ము పరోక్షంగా భారత రిజర్వుబ్యాంకి నుంచే లభిస్తున్నదన్నమాట. అందువల్ల రిజర్వు బ్యాంకి నిపుణులు ఏమన్ని భావించారంటే, పర్వ్యా సింధుశాఖ ప్రాంతాలలో చెలామణి అయ్యే కరెన్సీనోట్లు, భారతదేశంలో చెలామణి అయ్యే నోట్లు వేర్వేరుగా ఉండేటట్టు చేస్తే సరిపోతుంది. స్వర్ణం దిగుమతి ఆగిపోతుంది. దొంగ రవాణా దారులకు సుఖంగా విదేశ (ద్రవ్యం లభించదనుకున్నారు. ఆ ప్రకారం 1959 మే—జూన్‌లో పర్వ్యా సింధుశాఖ ప్రాంతంలోని భారత కరెన్సీ నోట్లను ఉపసంహరించి కొత్తరకం రూపాయినోట్లు ఎర్ర రంగు వేసి చెలామణిలో పెట్టారు. అయినప్పటికి స్వర్ణం దిగుమతి ఆగలేదు. ఎలాగంటే, ఇంతవరకు స్వర్ణ వ్యాపారులు రూపాయినోట్లను దేశం బయటికి తీసుకు వెళ్లేవారు. పర్వ్యా సింధుశాఖ ప్రాంతాలలోని బ్యాంకుల ద్వారా ఆ కరెన్సీనోట్లు భారత రిజర్వుబ్యాంకి చేరేవి. కొత్త ఏర్పాటువల్ల ఇలా చేయడానికి వీలుపడదు. అందువల్ల వీరర్లు విదేశ (ద్రవ్యం రూపంలో ఈ నోట్లను అక్కడికి తీసుకు వస్తున్నారు. అవసరమైన మన్నువు విదేశ (ద్రవ్యానికి కొంటున్నారు. దీనివల్ల భారత కరెన్సీ నోట్లకు "డిస్కౌంట్" రేటు పెరిగింది. అందువల్ల స్వర్ణం దిగుమతులమీద లాభాల రేటు స్వల్పంగా తగ్గింది. ఒక్కొక్కప్పుడు ఈ డిస్కౌంట్ రేటు నూటికి 11 కావచ్చు. అయినప్పటికి నగటున పాలసరి లాభం నూటికి 370 నుంచి 600 వంతుల వరకూ ఉన్నప్పుడు డిస్కౌంట్ రేటు నూటికి 35 ఉన్నా వచ్చే మన్నువు పెద్దగా ఉండదు. అదీకాక మరొక లాభం కూడా ఉంది. (ద్రవ్యోల్బణం వల్ల మార్కెట్‌లో స్వర్ణం ధర పెరుగుతూ ఉంటుంది. అధికార రేటుకు, మార్కెట్ రేటుకు ఉన్న తేడా హెచ్చిన కొలదీ లాభాలు పెరుగుతూ ఉంటాయి.

1963 జనవరి 10 న తేదీన స్వర్ణ నియంత్రణ నిబంధనలు జారీచేశారు. అనికూడా స్వర్ణ వ్యాపారంమీద పెద్దగా ప్రభావాన్ని చూపినట్టు కనిపించదు. ఈ నిబంధనల వల్ల తాత్కాలికంగా బంగారం మార్కెట్ చిందర వందర అయింది. బంగారం మార్కెట్ అనేది సన్నిహిత సంబంధాలు గల వ్యవస్థ కాదు. ఈ మార్కెట్టుకు మూలస్థానం బొంబాయి. బొంబాయి "కొటేషనుల" ను బట్టి దేశంలోని ఇతర కేంద్రాలలో స్వర్ణం ధరలు స్వల్పంగా మారుతూ ఉండేవి. ఇప్పుడు స్వర్ణం ధరలలో విపరీతమైన వ్యత్యాసం కానవస్తున్నది. బొంబాయిలో ఢిల్లీ—ఢిల్లీ మధ్య ప్రస్తుతం ఉన్న ధర రు. 105. మార్కెట్ ధరవరులలో ఇది చాలా తక్కువనే చెప్పాలి. దేశంలోపలగా ఉన్న కేంద్రాలన్నిటా ధర రు. 125 లు, అంతకు మించి ఉంది. నగల రూపంగా ఉండని స్వర్ణంలో వ్యాపారాన్ని ఈ నిబంధనల ద్వారా నిషేధించిన ఫలితమే ఈ ధరల వ్యత్యాసం. నగలు రూపంలో లేని స్వర్ణంలో బహిరంగ వ్యాపారం నిషేధం కనుక, అది నీకటిబజారు కెక్కింది. మామూలు పద్ధతులలో స్వర్ణం రవాణాకు చిక్కులు ఏర్పడ్డాయి. దానిని వ్యాపారులు స్వదుముగా మోసుకువెళ్లాలి. లేదా నమ్మకస్తులైన తమ ఏజెంట్ల ద్వారా రవాణా చేయించాలి. ఇలా రవాణా ఖర్చులు పెరిగాయి. దానికి తోడు పోలీసులు పట్టుకుంటే రాగల నష్టం భర్తీకి భీమా ఖర్చులు ఉన్నాయి. వాటినిబట్టి స్వర్ణం ధరలు ప్రాంతాల వారీగా ఎందుకు మారుతున్నదీ మనం అర్థం చేసుకోవచ్చు. ఇలా మార్కెట్టును విచ్ఛిన్నం చేయడం, స్వర్ణం పొందడానికి ఖర్చులు పెంచడం మినహా స్వర్ణ నియంత్రణ నిబంధనలవల్ల కలిగిన సత్ఫలితాలేవీ లేదు. త్వరలోనే ఈ నిబంధనలకు కూడా మార్కెట్ అలవాటు పడడంలో, మామూలుగా వచ్చే లాభాలు హెచ్చు స్థాయిలో ఎలాగూ ఉంటాయి కనుక, స్వర్ణం దొంగ రవాణాకు వీనివల్ల కలిగే ఆటంకం ఉండదు. కాకపోతే అధికారులు స్వర్ణమార్కెట్‌ను కాలాలో ఎక్కిన వ్యాపార వివరాల ద్వారా కొంతవరకు అదుపాజ్ఞలలో ఉంచుకొనడానికి ఈ నిబంధనలు మోయుపడవచ్చు. అయితే దొంగ రవాణాలో వచ్చే సరుకు వివరాలు కాలా పుస్తకాలలో ఉండవు. ఉండడానికి వీలు లేదు. దొంగరవాణాను నివారించడానికిగాను దొంగ అందరూ పోలీసు సౌకర్యం కోసం ఒకచోట పేరు రిజిస్టరు చేయించుకున్న తర్వాతనే బజారులో ప్రవేశించాలని నిబంధన చేస్తే దొంగతనం జరగడ మనేది ఎలా నివారణ కావో, అలాగే స్వర్ణం దొంగరవాణా నిరోధానికిగాను, స్వర్ణ వ్యాపారులు అందరూ పేర్లు రిజిస్టరు చేయించుకొని స్వర్ణ నియంత్రణ బోర్డుకు లోబడాలనే నిబంధనవల్ల కూడా స్వర్ణం దొంగ రవాణా ఆగదు.

ఇలా స్వర్ణం దొంగ రవాణా నిరోధానికి ఇంతవరకూ తీసుకున్న చర్యలన్నీ విఫలమైనాయి. ఇందుకు సర్వత్రా కానవచ్చే కారణం—ఈ చర్యలవల్ల స్వర్ణం మార్కెట్ ధరకు, దేశంలో చేరడానికి కాగల ఖర్చులకు మధ్య ఉన్న లేదా తొలగక పోవడం. అధికార ప్రకటనలలో హెచ్చురికలు ఎన్ని జరిగినా స్వర్ణం ధర రు. 86 లకంటె తక్కువకు ఎన్నడూ తగ్గలేదు. అది కూడా 1962 నవంబరు 24 న తాత్కాలికంగా సంభవించింది. ఆ తర్వాత ధర పై ముఖం చూడనారంభించింది. బొంబాయిలో రు. 105 లు పలికింది. దేశంలోపలి కేంద్రాలలో ఇంకా హెచ్చింది.

చివరకు అధికార వర్గాలు ఎన్ని చెప్పినప్పటికీ, స్వర్ణం దొంగ రవాణా కూడా ఆగలేదు. ఇప్పటి మార్కెట్ రేటును బట్టి దొంగ రవాణాదార్లు పాలుకు నూటికి 370 వంతులు లాభంతోనే అవకాశం ఉండడమే ఇందుకు కారణం. అయినప్పటికి అర్థికమంత్రి 1963 జనవరి 24 న లోకసభలో ప్రసంగిస్తూ విదేశాలలో భారత రూపాయి విలువకు వచ్చిన స్థిరత్వం అనేది స్వర్ణం దొంగరవాణా నిరిచిపోయిం దనడానికి స్వర్ణ నియంత్రణ నిబంధనల ఫలితం ఉండనడానికి నిదర్శనంగా ఉదాహరించారు. ఈ వాదనే స్వర్ణ నియంత్రణ బోర్డువారు, అధికార వ్యాఖ్యాతలు ఆ తర్వాత పునశ్చరణ చేస్తూ వచ్చారు.

ఈ వాదనకు ప్రాతిపదికగా ఉన్న అంశాలు ఏవంటే—దొంగ రవాణాదారులు స్వర్ణాన్ని భారతదేశంలో విక్రయించి, తద్వారా లభించిన రూపాయలను దేశం బయటకు తీసుకొని పోవడం, విదేశ మార్కెట్లలో వానిని విక్రయించి, ఆయా దేశాల విదేశ (ద్రవ్యాన్ని సంపాదించడం, అలా లభించిన విదేశ (ద్రవ్యంతో స్వర్ణం కొని భారతదేశానికి దొంగ రవాణా చేయడం. ఇలా దొంగ రవాణాదారులు చురుకుగా వ్యవహరిస్తే, రూపాయలు యిచ్చి విదేశ కరెన్సీ పొందేవారు పెరుగుతారు. తత్ఫలితంగా విదేశ మార్కెట్లలో రూపాయి బలహీనపడే అవకాశం కూడా ఉంది. ఇలా కాక దొంగరవాణా నిలిచిపోతే, రూపాయలు యిచ్చి విదేశ కరెన్సీ పొందడంచేసారు తగ్గుతారు. ఆ పరిస్థితులలో రూపాయలకు విదేశ (ద్రవ్యానికి మధ్య ఉన్న మారకం రేటు పెరగనూ వచ్చు. తరగనూ వచ్చు. రూపాయికి మారకం రేటు పెరిగినప్పుడు ఇది స్వర్ణం దొంగరవాణా అదుపులోకి వచ్చిందనడానికి సూచనగా భావించవచ్చు.

అయితే విదేశ మార్కెట్లలో రూపాయికి—విదేశ (ద్రవ్యానికి మధ్య ఉన్న మారకం రేట్లకు, స్వర్ణం దొంగ రవాణాకు మధ్య సంబంధం కలదనే వాదన సహేతుకమనిపించదు. ఎందువల్లనంటే (1) విదేశ మార్కెట్లలో రూపాయలు ఇచ్చి విదేశ (ద్రవ్యాన్ని పొందడానికి గిరాకీ అనేది కేవలం స్వర్ణం దొంగ రవాణాదారుల వల్లనే పెరగదు. కెమెరాలు, సకిళీ కిళ్ళు వస్త్రాలు, సిగరెట్లు, సిగరెట్టు కేసులు, వజ్రాలు, విద్యుత్‌సామానులు, పెంటెన్ పెన్నులు, ఫోటోగ్రఫీ సామానులు, రేజరు బ్లేడులు, సుగంధ (ద్రవ్యాలు, ట్రాన్సిస్టర్ రేడియోలు, చేతి గడియారాలు వగైరాలు దొంగతనంగా రవాణా చేసినవారి వల్లను, విదేశాలలో పెట్టుబడులకాతాను, సాలుసరి కాతాను చట్టవిరుద్ధమైన చర్యల ద్వారా సొమ్ము చేర్చేవారి వల్లనూ కూడా గిరాకీ పెరగవచ్చు. అందువల్లనే స్వర్ణం దొంగ రవాణాను అరికట్టినప్పటికి రూపాయలు యిచ్చి విదేశ (ద్రవ్యం పొందడానికి గిరాకీ తగ్గక పోవచ్చు. అయితే అన్ని సరుకుల దొంగ రవాణా ఆగిపోయిందని, విదేశాలలో చట్టవిరుద్ధమైన చర్యలకు విధుల గిరాకీ తగ్గిందని నిరూపించినప్పుడు మాత్రమే భారత ప్రభుత్వం చేస్తున్న వాదన నెల్లుతుంది. కాని, వారు ఇంతవరకు అలాంటిది చేయలేదు. (2) విదేశమార్కెట్లలో రూపాయి మారకం రేటు పెరిగినప్పుడు, అది స్వర్ణం దొంగ రవాణా నిరోధానికి సూచనగా కాక, స్వర్ణం దొంగరవాణాను పెంచడానికి సూచన అని కూడా సమర్థించడానికి వీలున్నది. ఎందుచేతనంటే మారకం రేటు ఎంతగా పెరుగుతుందో, అంతగా స్వర్ణం దిగుమతులమీద వచ్చే లాభం హెచ్చుతుంది. భారతదేశానికి చేర్చడానికి కాగల ఖర్చు పది గ్రాములకు రు. 53.58. దీనికి నూటికి 12.1 వంతున విదేశ (ద్రవ్యానికి ప్రీమియం కింద కలపాలి. అదనంగా రవాణాచార్జీలు కూడా చేర్చాలి. విదేశ (ద్రవ్యపు ప్రీమియం రేటు తగ్గినపుడు, భారతదేశానికి స్వర్ణం చేరడానికి కాగల ఖర్చు తగ్గుతుంది. మరికొందరు చెప్పేది ఏమంటే, భారతదేశపు బ్లాక్‌మార్కెట్‌లోను, విదేశాలలో స్వేచ్ఛగా జరిగే విక్రయాలలోను, రూపాయి మారకం రేటులో ఈమధ్య కానవచ్చిన పెరుగుదల భారతదేశంలో స్వర్ణం ధరలలో వచ్చిన తగ్గుదలకు సమానమై పోయింది. అందువల్లనే దేశంలో స్వర్ణం ధర తగ్గినా, స్వర్ణం దొంగ రవాణా మాత్రం ఆగలేదు.

స్వర్ణ నియంత్రణ నిబంధనలవల్ల స్వర్ణం దొంగ రవాణా ఆగలేదని స్వర్ణ వ్యాపారులకు తెలుసు. దేశంలో స్వర్ణం ధర నానాటికి పుంజుకుంటున్న కొలదీ, రూపాయి మారకం రేటు మెరుగుపడుతున్నకొలదీ, దొంగరవాణా జరిగే స్వర్ణం మీద వచ్చే లాభాలు విపరీతంగా ఉంటాయి. ఉదాహరణకు: బొంబాయి మార్కెట్టులో ధర 10 గ్రాములకు రు. 105 లు. ఉన్నదనుకుంటే, సాలుకు ఆరుసార్లు దొంగ రవాణా సరుకులో వ్యాపారం జరిగినప్పుడు నగటున నూటికి 370 వంతులు లాభం వస్తుంది. స్వర్ణ నియంత్రణ నిబంధనలు ఈ లాభాలు "మార్జిన్" బోరికి పోలేదు కనుక స్వర్ణం దొంగ రవాణా సాగుతూనే ఉంది. కస్టము అధికారులు అప్పుడప్పుడు దొంగరవాణాదారు ను పట్టుకున్నట్టు పత్రికలలో వస్తున్న వార్తలు ఇందుకు నిదర్శనంగా ఉన్నాయి.

4. కొత్త విధానాలు

ఇంతవరకూ జరుపుకువచ్చిన పరిశీలనలుబట్టి చూడగా—స్వర్ణానికి మార్కెట్‌లో ఉన్న ధరకు, అధికారరీత్యా చెలామణి చేస్తున్న ధరకు మధ్య హెచ్చుగా ఉన్న లేదాను తొలగిస్తే తప్ప స్వర్ణం దొంగ రవాణాను నిరోధించేయడం దుస్సాధ్యమవుతున్నది. ఒక వస్తువుకు ఒకే సమయంలో విపరీతమైన లేదాతో రెండు రకాల ధరలు పలుకుతున్నప్పుడు, ఆర్థిక సుస్థిరత్వం సాధించాలంటే, ఈ లేదాను తొలగించివేయడం మినహా మరొక మార్గం లేదు. ఇందుకుగాను మార్కెట్‌లో హెచ్చు రేటున ఉన్న ధరను తగ్గించారి లేదా, అధికారరీత్యా చెలామణి చేస్తున్న తక్కువ రేటును పెంచారి. కాని ప్రభుత్వం మాత్రం ఇలా చేయక, అధికారరీత్యా చెలామణి చేస్తున్న ధరను ఇంకా తగ్గించడంద్వారా ఈ లేదాను భర్తీ చేయదలుస్తున్నది. ప్రణాళికకు అవసరమైన నిధులకోసం వ్రయిటేలు స్వర్ణాన్ని సమీకరించే చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆగస్టు 21 న అర్థికమంత్రి చేసిన ప్రకటన జారీయు రక్షణ నిధికి విరాళాలను స్వర్ణం, నగల రూపంలో ఇవ్వాలని ఆగస్టు 26 న అర్థికమంత్రి చేసిన విజ్ఞప్తి, నవంబరు 12 న స్వర్ణబాండుల విడుదల, ఈ బాండులకు వచ్చే స్వర్ణానికి ప్రతి పది గ్రాములకు 53.58 రూ. లుగా అధికార ధరను నిర్ణయించడం, స్వర్ణం తనఖాపీద కమ్మర్షియల్ బ్యాంకులు అప్పులు ఇవ్వరాదని రిజర్వుబ్యాంకి పెట్టిన ఆంక్ష, స్వర్ణంలో పట్టా వ్యాపారాన్ని, నిర్ణీత గడువులో డెలివరీ కంట్రాక్టులను నిషేధించడం, స్వర్ణం ధరను పది గ్రాములకు 60 రు. లుగా ఉండేటట్టు చేసే లక్ష్యంతో వెం రోజులలోనే తీవ్రమైన చర్యలు ప్రభుత్వం తీసుకొనగలదని నవంబరు 20 న అధికార ప్రకటన, డిశంబరు 2 న దాని పునరుద్ఘాటన, 1963 జనవరి 10 న స్వర్ణ నియంత్రణ నిబంధనల జారీ, వగైరాలన్నీ స్వర్ణం ధరను పడగొట్టడానికి తీసుకున్న చర్యలుగా ఉన్నాయి. ఇవి ఇందుకే అని మార్కెట్ వర్గాలు వ్యాఖ్యానించాయి.

అయితే ఈ చర్యలన్నీ గమనార్హమైన ఫలితాలను ఇవ్వలేదు కాని, వీనిలో కొన్ని స్వర్ణం ధరలను తాత్కాలికంగా బెదరగొట్టాయి. 1962 అక్టోబరు 26 న అర్థికమంత్రి జాతీయ రక్షణ నిధికిగాను స్వర్ణాన్ని విరాళాలుగా ఇవ్వాలని ప్రకటించడంతో ఒక్కరోజులో స్వర్ణం ధర తెండు రూపాయలు తగ్గింది. దేశంలో ఏర్పడిన ఆత్యయిక స్థితికి, స్వర్ణానికి ముడి పెట్టడంవల్ల, స్వర్ణ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకొన గలదని ప్రజలు, వ్యాపారులు తలంచారు. కాని, గతంలో పలెనే తగ్గిన ఈ ధర తిరిగి పెరిగింది. కాని, 1962 నవంబరు మూడున స్వర్ణం దాండుల విడుదల మార్కెట్‌ను గందరగోళ పరచింది. రెండు రోజులు స్వర్ణం కొనేవారే లేకపోయారు. స్వర్ణం ధర 1962 నవంబరు 3 న ఉన్న 121.50 రూ. ల నుంచి నవంబరు ఆరుకు 102.75 రూ. లకు పడిపోయింది. అయితే దీనివల్ల పెట్టబడులూ పెరిగాయి. స్పెక్యులేషన్స్ హెచ్చాయి. నవంబరు ఎనిమిది నాటికి ధర పుంజుకొని 108.75 రూ. లలో నిలిచింది. కాని నవంబరు 20 న అర్థికమంత్రి "నెల రోజులలో తీవ్ర చర్యలు" అంటూ చేసిన ప్రకటన తిరిగి మార్కెట్‌ను తలకిందులు చేసింది. ఇదివరకెప్పుడూ లేనంత గందరగోళం ఏర్పడింది. పక్షం రోజుల కిందట 106 రూ. లుగా ఉన్న ధర నవంబరు 21 నాటికి 86 రూ. లకు పడిపోయింది. 1956—57 నుంచి ఇంత తక్కువ ధర ఎన్నడూ లేదు. ఇలా స్వర్ణం ధరలు తరుగుతూ—పెరుగుతూ వచ్చినా, చివరకు పైముఖం చూస్తూ నిలిచిపోతూ వచ్చాయి.

స్వర్ణానికి మార్కెట్ ధర అనేది, మామూలు ఇతర వస్తువుల ధరలకువలెనే గాక, గతంలోను, వర్తమానంలోనూ ఉండే (ద్రవ్యోల్బణాన్ని ప్రతిబింబిస్తుంది. 1949 సెప్టెంబరులో నిర్ణయించిన అధికార రేటుకు ఈనాటి మార్కెట్ రేటును తగ్గించాలంటే, బంగారం మార్కెట్‌లో (ద్రవ్యోల్బణం స్థాయిని కూడా ఆనాటి స్థాయికి తీసుకురావాలి. జలం వలెనే డబ్బు అనేది కూడా సర్వత్రా సమతలంగా ఉంటుంది. ఒక చెరువులోని నీటిని ఒకవైపున ఒక వట్టంలోను మరొక వైపున మరొక వట్టంలోనూ ఉంచడానికి వీలువడదు. అందువల్ల మార్కెట్‌లో అన్ని వస్తువుల ధరలు నూటికి 30 వంతులు హెచ్చుగా ఉన్నప్పుడు బంగారం మార్కెట్ ధరలను 1949 స్థాయిలో ఉంచడానికి వీలువడదు. కేవలం స్వర్ణానికి మాత్రమే నూటికి 50 వంతులక, పైగా ధరల తగ్గింపు అనేది అర్థికంగా ఆచరణసాధ్యం కాదు

స్వర్ణానికి మార్కెట్‌లో పలుకుతున్న రేటుకు, అధికారరీత్యా నిర్ణయిస్తున్న దానికి మధ్య ఉన్న తేడాను తగ్గించాలంటే రెండు చర్యలు తీసుకోవాలి. ఒకటి. (ద్రవ్యోల్బణానికి స్వస్తి చెప్పారి. దానివల్ల స్వర్ణం ధరలు మరి పెరిగిపోగల అవకాశం తగ్గుతుంది. రెండు: స్వర్ణానికి అధికార ధరను మార్కెట్‌లో పలుకుతున్న ధరతో సమాన స్థాయికి పెంచారి మార్కెట్ ధరను తగ్గించడం ద్వారా లేదాను తొలగించలేనప్పుడు, అధికార రేటును పెంచడ మొక్కటే తేడా తగ్గింపుకు మిగిలిన మార్గం. అయితే మన అదుపులో లేని పరిస్థితులవల్ల (ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు, స్వర్ణానికి అధికారరీత్యా నిర్ణయించే ధరను మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా మార్పుకు అవకాశ మివ్వాలి. అలా చేసినప్పుడు కాని స్వర్ణానికి జాతీయంగాను, అంతర్జాతీయంగాను ఉన్న ధరలలో వ్యత్యాసం తొంగదు. స్వర్ణం దొంగరవాణా నిలిచిపోతుంది ఇంతకు మినహా దాని పరిష్కారానికి మరొక మార్గంలేదు.

ఇలా (ద్రవ్యోల్బణాన్ని తగ్గించి, రూపాయి మారకం రేటులోని అవాస్తవికతకు స్వస్తి చెప్పినప్పుడు, త్వరలోనే ప్రజలకు రూపాయి విలువ స్థిరత్వంమీద విశ్వాసం కలుగుతుంది. తాము పొదుపు చేసుకున్న మొత్తాలను ప్రతిఫలమివ్వని స్వర్ణంలో కాక, లాభాలు రాగల ఇతర మార్గాలలో పెట్టబడి పెట్టడాన్ని ప్రోత్సహిస్తుంది. అయితే నిరపాయంగా రూపాయి విలువమీద అవమన్మకం ఏర్పడినందున, రకరకాల పన్నులు విధించడంవల్ల, కంపెనీల వాటాల ధరలు షేర్ మార్కెట్‌లో పడిపోయినందున స్వర్ణంపట్ల సంప్రదాయ సిద్ధంగా వస్తున్న మక్కువ తగ్గక మానేది అనుకున్నంత సులభం కాదు. ప్రజల దృక్పథంలో ఇందుకు సంబంధించిన మార్పు తీసుకురావడానికిగాను 22 వన్నెలు, 24 వన్నెల బంగారపు నగలు నిషేధిస్తూ శాసనం చేసినా లాభంలేదు. దీనివల్ల అలభ్యంగా ఉన్నందున స్వర్ణానికి ఇంకా పెరిగిన విలువకు తోడు, హెచ్చు వన్నెల స్వర్ణం పట్ల ఉన్న మోజు కూడా చేరినందున, ఇప్పుడు కాకపోయినా మరొకప్పుడు హెచ్చు వన్నెల బంగారపు నగలు చాటుగా చేయించుకొనడ మనేది పెరిగిపోగలదు. అంతేకాదు. స్వర్ణంపట్ల ప్రజలకు గల మక్కువ తగ్గించడానికి 14 వన్నెలకు మించిన బంగారపు నగలు చేయించుకొనరాదని నిషేధించడం సవ్యమైన మార్గం కాదు. హెచ్చు వన్నెల నగలు చాటుగా చేయించుకొనడం సాధ్యపడనప్పుడు, తక్కువ వన్నెల నగలు హెచ్చుగా సేకరించడానికి ప్రజలు అలవాటు పడతారు. ఇందువల్ల స్వర్ణం వాడకం అందుకు సంబంధించిన అలవాట్లు పెరగగలవే కాని తగ్గవు. "బ్లాక్ మనీ" ని స్వర్ణంలో దాచుకొనడానికి సంబంధించినంత వరకు, స్వర్ణం వన్నెలను కంట్రోలు చేయడ మనేది దానికి పరిష్కారం కాదు. ఇలాంటి గుప్త నిధులు గుప్తంగానే ఉంటాయి. కనుక స్వర్ణ నియంత్రణ నిబంధనలకు అని అంతంపట్టవు.

కనుక స్వర్ణ నియంత్రణ విధానం ఫలించాలంటే, పైన పరిశీలించిన మార్గాలేవీ కాక స్వర్ణానికి మార్కెట్‌లో సరికే రేటు మేరకు అధికారరీత్యా చెలామణి చేయిస్తున్న రేటును పెంచడం ఒక్కటే సవ్యమైన మార్గం కాగలదు. ఆశించిన సత్ఫలితాలను ఇవ్వగలదు. (1963 మార్చి 31 న బెంగళూరులో ఫోరం ఆఫ్ ఫ్రీ ఎన్‌టర్‌ప్రైజెస్‌వారి ఆధ్వర్యాన జరిగిన సభలో చేసిన ఆంగ్ల ప్రసంగానికి అనువాదం ఈ వ్యాసం.)

[సెప్టెంబరు నెల "భారతి" నుంచి]

సైనికాధికారి యంత్రాలు

రక్షణమంత్రిచే ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: సీపాకు పంపడానికి నిర్దేశించిన వార్తాప్రసారయంత్రాలను స్వతంత్ర సైనికాధికారి ఒకరు సమ్మిళితం చేసినట్లు ప్రభుత్వానికి ఎట్టి సమాచారం అందలేదు రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఈనేటి రాజ్యసభలో ప్రశ్నోత్తరాలసమయంలో తెల్పారు.

సీపాలో వినియోగానికి ఉద్దేశించిన రు 50 లక్షలు విలువగల వార్తాప్రసారయంత్రాలను ఒక మేజర్-జనరల్ కలకత్తాలోని తన మిత్రులకు నిర్మించి పంపారనూ బొంబాయినుంచి వెలువడే "మార్చ్ ఆఫ్ ది నేషన్" అనే పత్రిక మార్చి 18 న తేదీ నుంచి ఆలో పడిన వార్తనుగూర్చి శ్రీ ఫరీద్ అన్సారీ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రి ఈవివరం తెల్పారు.

ప్రభుత్వం తగు దర్యాప్తు చేయించిన దరిమిలా ఈ ఆరోపణలో సత్యం విమాత్రం లేనట్టు స్పష్టమైందని శ్రీ చవాన్ వివరించారు. తప్పుడు వార్తలు ప్రచురించినందుకుగాను తీసుకొన్న వివిధమైన చర్య తీసుకోకపోవడానికి కారణం చేసినటని కొందరు సభ్యులు ప్రశ్నించగా శ్రీ చవాన్ సమాధానం చెప్పారు

సీపాలో సైనిక చర్యలు ముగిసినవెంటనే, చాలా యంత్రసరంజామును యుద్ధరంగానికి పంపకుండా కలకత్తాలోని కొందరు వ్యక్తులకు విక్రయించటం జరిగిందంటూ వ్యాసించినవదంతులనుగూర్చి శ్రీ భూపేశ్‌గుప్త ప్రశ్నించారు.

శ్రీ చవాన్: ఈ సందర్భంలో పేనెట్టి వదంతులు నిజం కాదు. నిజ వదంతులే అయితే వారిని పట్టుకొనుట మెట్లా?

శ్రీ నెహ్రూ ఈక్కడ కల్పించునని ఈయంత్రాలను ఎవరు పడితే వారు కొనుక్కోగలగన్న మాదనలు పడేదే వ్యాయన్నారు "ఆ పనిచేసిన వారెవరో తెలిస్తే నంతోషిస్తాం. కాని ఎవరూ ఎట్టిసాక్ష్యం చూపలేకపోతున్నారు" అని ఆయనవివరించారు.

ప్రతిగ్రామానికి గ్రంథాలయం నెలకొల్పాల్సిన ఆవశ్యకత

కృష్ణాజిల్లా సదస్సు తీర్మానం: రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధి కృషి: డైరెక్టర్ వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 2: గ్రంథాలయాలకు సంబంధించి ప్రత్యేక ప్రభుత్వ శాఖ నెలకొల్పి ఖ్యాతి ప్రథమంగా ఆంధ్రప్రదేశ్‌కి దక్కనదనీ. ఇది ప్రణాళికాసంఘం నియమించిన పరిశీలకబృందం ప్రశంసను కూడ అందుకున్నదనీ విన్న సాయంకాలం ఇక్కడ కృష్ణాజిల్లా ప్రథమ గ్రంథాలయ సదస్సులో మాట్లాడుతూ రాష్ట్ర గ్రంథాలయాలశాఖ డైరెక్టరు శ్రీ కె. రామవరెడ్డి వెల్లడించారు.

గ్రామపంచాయతీ, పంచాయతిసమితి, లోకల్ లైబ్రరీ అధారిటీలు మూడూ సహకరించి ప్రతి గ్రామంలోను గ్రంథాలయాన్ని స్థాపిస్తేనే ప్రయోజనకరమనీ, ఇందు కొరకు నిర్దిష్ట పథకాన్ని రూపొందించి అమలు జరపాలనీ కోరుతూ ఈ సదస్సు తీర్మానించింది.

ఈ సమావేశాని శ్రీ వేదాంతం సత్యనారాయణ, శ్రీ తుమ్మలపల్లి రామలింగయ్య, శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. బి. షినాయ్, శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వర రావు, శ్రీ పాలడుగు రామకృష్ణయ్య మాట్లాడినారు. అందరు పాలకులు తమకు గావించిన సత్కారానికి కృతజ్ఞతను వెల్లడించారు. శ్రీ ఎం. షణ్ముఖరావు వందన సమర్పణ చేశారు.

అంతకుముందు తెనాలిలో శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య మార్కెట్‌లోని ఖాదీ (గ్రామోద్యోగ భవనమునకు శ్రీ తిమ్మారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. తెనాలి తాలూకా బుర్రిపాలెం గ్రామంలోని శ్రీమతి పరమారూ రాజమ్మచే స్థాపించబడిన 'మహిళా దంపుడుబియ్యము ఉత్పత్తి కేంద్రమును శ్రీ తిమ్మారెడ్డి దర్శించారు. కేంద్రం తరపున శ్రీ శాఖమూరి వెంకటరామయ్య సన్మాన పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ గుడిబండి వెంకటరామిరెడ్డి అధ్యక్షత వహించారు.

(స్వ. వి)

ప్రతిస్వర్ణకారునికి 2 వేలు ఋణమివ్వాలి

మండపేట స్వర్ణకారుల మహాసభ విజ్ఞప్తి

మండపేట, సెప్టెంబర్ 2: స్వర్ణ నియంత్రణ ఫలితంగా నిరుద్యోగులైన స్వర్ణకారులకు వెంటనే పునరావాసము కల్పించుటయే గాక, ప్రతి స్వర్ణకారునికి జీవనభృతి నిమిత్

'బ్యాంకుల జాతీయం ప్రస్తుతం సాధ్యంకాదు'

లోక్‌సభలో ఆర్థికమంత్రి స్పష్టీకరణ: సాధనసంపత్తి సమీకరణకు చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: బ్యాంకులను జాతీయం చేయాలనే సూచనను ఆమోదించటం తమ కెప్పుడు సాధ్యం కాదనీ, అయితే పరపతి సంస్థలు, రక్షణ, అభివృద్ధి అవసరాలను ఇప్పటికంటే మరింత సమర్థంగా వ్యవహరించేటట్లు చేయటానికి ప్రభుత్వం అనేక చర్యలను గురించి ఆలోచిస్తున్నదనీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో వెల్లడించారు.

సెప్టెంబరు బ్యాంకుల పరిస్థితి ప్రభుత్వం క్రద్దగా గమనిస్తుందనీ, ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో బ్యాంకులను జాతీయం చేయాలని కోరుతూ శ్రీమతి సుధా దాబాషీ ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై నేడు తిరిగి కొనసాగించబడిన చర్చలో జోక్యం చేసుకుంటూ మంత్రి హామీ యిచ్చారు.

ప్రత్యేకవర్గాలగాని, వ్యక్తులగాని అవాంఛనీయమైన కార్యాలకు పూనుకోకుండా బ్యాంకుల కంట్రోలును అదుపు చేయటానికి బ్యాంకింగ్ కంపెనీలచట్టాన్ని మరికొంత సవరించాలని అలోచిస్తున్నట్లు ఆర్థికమంత్రి తెలియజేశారు.

భూములు సూచించిన లోటుపాట్లను వ్యవహరించటానికి మరింత సమర్థమైన యితర మార్గాలు ఉన్నాయనీ, ఆర్థిక వ్యవస్థ ముందుకు పోతోపోవటానికి వీలగా సాధ్యమైనంత త్వరలో యీ లోపాలను తొలగించటానికి స్వయంగా యోచిస్తామనీ శ్రీ కృష్ణమాచారి చెప్పారు.

పారిశ్రామిక ఆర్థికసంస్థను 'అభివృద్ధి బ్యాంకు'గా (డెవలప్‌మెంటు బ్యాంక్) మార్చవేయటానికి వీలుగా విస్తృతమైన పెట్టుబడి ప్రతిపాదికతో, ఆనంద్య అవకాశాన్ని బాగా విస్తరించవలసిందని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ఆర్థిక మంత్రిచేసిన విజ్ఞప్తిపై శ్రీమతి దాబాషీ, ఉపసంహరించుకోనగోరగా, ఒక సభ్యుడు అందుకు అందుకు అభ్యంతరం చెప్పారు. తరువాత జరిగిన వోటింగులో 119-27 వోట్లతో తీర్మానం వీగిపోయింది.

ప్రభుత్వ వ్యాపారంగాగా పాతనుగురించి, వత్తిళ్ళను, ఆర్థికశక్తుల కేంద్రీకరణను నివారించటానికి తీసుకొనవలసిన చర్యలనుగురించి, ఖులవిధానాన్నిగురించి ఒక విధాన ప్రకటన చేయటానికి ఆర్థికమంత్రి ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. ప్రభుత్వరంగసంస్థరణ, పంచవర్ష ప్రణాళికద్వారా సమాజంలో వికేంద్రీకరణ, ఆర్థికశక్తి, ఏ కొద్దిమంది చేతుల్లోనో కేంద్రీకృతంకాకుండా నివారించటానికి ఉద్దేశించబడ్డాయన్నారు. రక్షణ, అభివృద్ధి అవసరాలను మరింత విస్తృత ప్రాతిపదికపై తీర్చాలంటే, మన ఆర్థిక వ్యవస్థను బాగా పెంపొందించటానికి ఉన్న పద్ధతులపైన్ని విస్తరించటం అవసరమని ఆర్థికమంత్రి నొక్కి చెప్పారు.

మధ్యరకపు పరిశ్రమల విస్తరణ

మధ్యరకానికి చెందిన పరిశ్రమలను విస్తరించటానికి రిఫైనరీస్ కార్పొరేషన్ మరికొన్ని ముడిచమురు యిన్నవాటికి వీలుగా ఆ సంస్థకు హెచ్చుద్రవ్యాన్ని యిస్తానాన్ని గురించి ఆలోచిస్తున్నారు.

సామ్యవాద ఆశయం విషయంలోను, ప్రజలకు సమాన అవకాశాలు" కల్పించి జీవన ప్రమాణాన్ని పెంచే విషయంలోను అన్ని పార్టీలు అభిప్రాయభేదాలు లేవన్నారు.

ప్రభుత్వరంగ విస్తరణగూడా గుత్తవ్యాపారానికి దారితీస్తుందన్న శ్రీ రంగా వాదించగా, గుత్తవ్యాపారాన్ని తగిన నిర్వచించవలసి ఉంటుందనీ ప్రభుత్వం గుత్తవ్యాపారాన్ని కలిగిస్తున్నదనట, విరుద్ధంగా ఉంటుందనీ శ్రీ కృష్ణమాచారి తెలిపారు.

మాస్కో ఒప్పందంమీద ఫార్మోజా సంతకం

రష్యా అధిక్షేపణ

మాస్కో, సెప్టెంబరు 6. ప్రపంచంలో చైనా ప్రభుత్వం ఆనదగునది ఒక్కటి మాత్రమే ఉన్నదనీ, అదే పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా అనీ, చైనాకు ప్రాతినిధ్యం వహిస్తున్నది ఆ ప్రభుత్వం మాత్రమేనని, సోవియట్ యూనియన్ నేడు అమెరికాకు పంపిన ఒక పత్రంలో స్పష్టం చేసింది.

అమెరికావద్ద ఉన్న అణ్యాస్త్ర పాటవ పరీక్షల పరిశీలనాధికారం ఒప్పంద ప్రతినిధి చాంగ్ కై షేక్ (ప్రభుత్వం) చేసిన పతకాన్ని సోవియట్ యూనియన్ గుర్తించదనీ ఈ పత్రం ధృవపరిచినట్టు టాస్ వార్తా సంస్థ తెలియజేసింది.

చాంగ్ కై షేక్ మరా ఎవ్వరికీ ప్రాతినిధ్యం వహించటం లేదనీ, చైనా తరఫున ఒప్పందాలు వచ్చే వాక్కుదానికి లేనేలేదనీ ఈ పత్రం పేర్కొన్నది.

అంతేగాక చాంగ్ కై షేక్‌ముఠా అంతర్జాతీయ రంగంలో పేర్కొన్న వాగ్దానాలు, విరుద్ధమైనవనీ, సమీప నిబంధనావళికి అవి విరుద్ధమైనవనీ కూడా ప్రకటించింది.

'రక్షణ నిబంధనల దుర్వినియోగం'

ప్రభుత్వాన్ని అభిశంసిస్తూ లోక్‌సభలో తీర్మానం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6: రక్షణ నిబంధనలను దుర్వినియోగం చేయటం ప్రభుత్వాన్ని అభిశంసిస్తూనూ, రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయగోరుతూనూ శ్రీ ఎ. కె. గోపాలన్ తెచ్చిన తీర్మానంపై లోక్‌సభలో కొంత చర్చ జరిగింది.

సోషలిస్టు, స్వతంత్ర సభ్యులు తీర్మానాన్ని బలపర్చగా కాంగ్రెస్, జనసంఘం సభ్యులు వ్యతిరేకించారు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ గోపాలన్ కుట్టా లన్నారు: ప్రభుత్వం అనంతరం పరిస్థితి పేరుతో తీసుకొన్న అధికారాలను దుర్వినియోగం చేస్తున్నది. కమ్యూనిస్టు పార్టీనీ, కార్మిక సంఘాలనూ అణచివేయటానికీ, రక్షణ నిధిని వసూలు చేయటానికీ ఈ అధికారాలను వాడుతున్నారుగాని, దొంగవ్యాపారంచేసే అధిక లాభాలు ఆర్జించుతూ ప్రజలను దోచుకొనే వాళ్ళపైన్ని వీటిని ప్రయోగించటంలేదు. రక్షణ కృషికి ప్రతిబంధకం కలిగించ ప్రయత్నించిన సందర్భం ఒక్కటైనా లేనప్పుడు కమ్యూనిస్టులను నిర్బంధంలో వుంచటం అవ్యాయం. కాంగ్రెస్ పెద్దలైన పార్టీలో వున్నట్లే కమ్యూనిస్టు పార్టీలోనూ విభేదాలు ఉన్నాయి. కాని ఆ కారణంవల్ల కొందరిని నిర్బంధించటం సబబుకాదు.

పాక్ ప్రభుత్వంపట్ల నిరసన: ఢాకాలో సభ

ఢాకా, సెప్టెంబరు 6: ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తున్నందుకు, ప్రజలపై దమననీతి సాగిస్తున్నందుకు తమ నిరసన తెలుపుతూ జాతీయ ప్రజాస్వామ్య సంఘటన నాయకులు ఎలుగురు నేడిక్కడ నగరమైదానంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. 10 వేలమంది పాలు పోయరయారు.

రాజకీయ ఖైదీలను విడుదల చేయాలనీ, ప్రజాస్వామ్యం పునరుద్ధరించాలనీ, పత్రికల అర్థిక నెమ్ము రద్దుచేయాలనీ సభలో వినాదాలు ఖ్యాతబడినవి. శ్రీ నూరుల్ అమీన్, శ్రీ ఫజిదుల్ హక్ వాడుతు ప్రసంగించారు.

పత్రికా శాసనాలపట్ల నిరసనగా కరాచీ పత్రికా రచయితలు వచ్చే పోమవారంనాడు సమ్మె జరపాలని నిశ్చయించారు. ఆ రోజు నుంచి ఒక వారంపాటు చేలపై వలనిగుర్తు పట్టుకు తీరుగుతారు. సభలుకూడా జరుపుతారు.

ఉస్మానియా ఎం. ఇ. (హైడ్రాలిక్స్) ఫలితాలు

హైదరాబాదు, సెప్టెంబరు 6: ఉస్మానియా విశ్వవిద్యాలయం 1963 ఏప్రిల్‌లో జరపిన ఎం ఇ. (హైడ్రాలిక్స్) పరీక్షలో ఈ కింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులయినారు:

6-టి. సుబ్బారావు
5-టి. వి. సుందరరాజ్
7-జి కోటేశ్వరరావు.

క్షయ, అధిక మాసాలపై రాజధానిలో మీమాంస

హైదరాబాద్, సెప్టెంబరు 6 నిర్ణయాధికారి, కాలమాధవీయాది ధర్మశాస్త్రి గ్రంథకర్తలో విదిక్షితులు, ఏది నిజము అనే మీమాంస, సంశయనివృత్తి, ఏకరూప విస్పష్టపరచేయాలనేది ప్రస్తుతముగా వాయుబడిపోయింది. ఈ సమస్యపై సంబంధిత శాస్త్రవేత్తలు అనవసరమని కొందరు పండితులు ఇవాళ నుబషాపగర్‌లో జరిగిన ధర్మశాస్త్రి మీమాంసలో సూచించారు. ఇవాళ జరిగిన ధర్మశాస్త్రి చర్చలకు శ్రీ కృష్ణాచార్య వాల్కేడ్కర్ అధ్యక్షత వహించారు.

శ్రీ శేషనాథశాస్త్రి ధర్మసిద్ధి, పురుషార్థ చింతామణి మున్నగు ధర్మశాస్త్రి లను దృష్టిలో పెట్టుకొని సూర్యసిద్ధాంతాను సారముగానే తిథ్యాదులు తీసుకొని నిత్యనైమిత్తిక కర్మలు చేయవలెనని అన్నారు. అధికమాసములో చేయవలసిన కర్మలు నిర్ణీతమైనవనీ ఈ సంవత్సరము ఆశ్వయుజము అధికమాసమనీ, నిజ ఆశ్వయుజములోనే శరన్నవరాత్రులు జరుపవలెనని తెలిపారు.

శ్రీ బాపుశాస్త్రి ఈ సంవత్సరము అధిక మాసము 'శుభకరముగా పరిగణించబడుతున్నదనీ' 'శ్రీ శ్రవణస్మార్త కర్మతత్త్వబోధిని' లో తమ అభిప్రాయం వ్రాసుకున్నారనీ పేర్కొన్నారు.

దృక్‌సిద్ధాంతము ననుసరించి నిర్ణయించిన పంచాంగము ప్రచారము శ్రద్ధాదులు చేస్తే, ప్రమాదాలు, ఆనర్థాలు వస్తాయని స్కాందపురాణములోని దేవోత్థానం తెలుపుతోందన్నారు. అధికమాసానికి ప్రాశస్త్యమానమని పేరువున్నదనీ విజాపురము మీనవో ఇతర శ్రౌత స్మార్త కర్మాదులకు బట్టి అధికఆశ్వయుజము వచ్చినప్పుడనీ, అందుకే ఏది 'సంశ్రవ' ఆశ్వయుజమన బడుతోందనీ చెప్పారు. శ్రుతి మాత్రాన్ని 'అంధపుల్లి' అటానీ పొడ్డు పడ్డమనీ దీనికి ప్రమాణము శ్రీజగద్గురు శృంగేరి పీఠాధిపతులు శ్రీముఖమేనని విన్నవించారు.

శ్రీ దిగంబర దీక్షితులు ప్రవృత్తము వచ్చిన ఆశ్వయుజమాసము నకు 60 దినము వుప్పవని మొదటి 30రోజుల పంచర్నుమనీ, రెండవ 30 రోజుల ఆశ్వయుజమని అన్నారు చేలపన యువాదికర్మలకు అధికమాసము పనికిరదనీ శాస్త్రప్రకారయి ఈ శోధకన్నామ సంవత్సరము వచ్చిన ఆశ్వయుజము శుద్ధమనీ అంటున్నారనీ ఎందుకు అంటున్నారో తమకు దుర్గాహ్నగావున్నదనీసందేహాన్ని వెలిబుచ్చారు.

శ్రీ లంక సాంబశివశాస్త్రి నిర్ణయసింధు, కాలమాధవీయాది గ్రంథముల ఏది అధికమము? ఏది నిజము? ఏ మూలములో ఏ కర్మ చేయాలనేది విస్పష్టముగా ఉదహరించబడి వున్నదనీ, అందుకే ఇవాళ జరిగిన ధర్మశాస్త్రి మీమాంసలో సూచించారు. ఇవాళ జరిగిన ధర్మశాస్త్రి చర్చలకు శ్రీ కృష్ణాచార్య వాల్కేడ్కర్ అధ్యక్షత వహించారు.

శ్రీ శేషనాథశాస్త్రి ధర్మసిద్ధి, పురుషార్థ చింతామణి మున్నగు ధర్మశాస్త్రి లను దృష్టిలో పెట్టుకొని సూర్యసిద్ధాంతాను సారముగానే తిథ్యాదులు తీసుకొని నిత్యనైమిత్తిక కర్మలు చేయవలెనని అన్నారు. అధికమాసములో చేయవలసిన కర్మలు నిర్ణీతమైనవనీ ఈ సంవత్సరము ఆశ్వయుజము అధికమాసమనీ, నిజ ఆశ్వయుజములోనే శరన్నవరాత్రులు జరుపవలెనని తెలిపారు.

శ్రీ బాపుశాస్త్రి ఈ సంవత్సరము అధిక మాసము 'శుభకరముగా పరిగణించబడుతున్నదనీ' 'శ్రీ శ్రవణస్మార్త కర్మతత్త్వబోధిని' లో తమ అభిప్రాయం వ్రాసుకున్నారనీ పేర్కొన్నారు.

దృక్‌సిద్ధాంతము ననుసరించి నిర్ణయించిన పంచాంగము ప్రచారము శ్రద్ధాదులు చేస్తే, ప్రమాదాలు, ఆనర్థాలు వస్తాయని స్కాందపురాణములోని దేవోత్థానం తెలుపుతోందన్నారు. అధికమాసానికి ప్రాశస్త్యమానమని పేరువున్నదనీ విజాపురము మీనవో ఇతర శ్రౌత స్మార్త కర్మాదులకు బట్టి అధికఆశ్వయుజము వచ్చినప్పుడనీ, అందుకే ఏది 'సంశ్రవ' ఆశ్వయుజమన బడుతోందనీ చెప్పారు. శ్రుతి మాత్రాన్ని 'అంధపుల్లి' అటానీ పొడ్డు పడ్డమనీ దీనికి ప్రమాణము శ్రీజగద్గురు శృంగేరి పీఠాధిపతులు శ్రీముఖమేనని విన్నవించారు.

స్వర్ణ నియంత్రణ విధానానికి వ్యతిరేకంగా ఢిల్లీ పార్లమెంటు భవనంముందు ప్రదర్శనలు జరిపిన సత్యాగ్రహులను పోలీసులు అరెస్టుచేశారు.

అన్నిరంగాలలోను సాహసి శ్రీ అల్లూరి

విజయవాడ సంతాపసభలో పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య జోహార్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, సెప్టెంబరు 5:

శ్రీఅల్లూరి శౌర్యశూరత్వాన్ని, పట్టుదలను, దేశభక్తిని, ప్రజాసేవను, వ్యవహారదక్షతను ఆదర్శంగా పెట్టుకొని అందరూ కృషి చేయవలసివున్నదని నిన్న సాయంకాలం ఇక్కడ పట్టణకాంగ్రెసు అధ్యర్యాన ఏర్పాటయిన బహిరంగసభలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అన్నారు.

భూసంస్కరణలను అమలులో పెట్టాలని అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశంలో మాట్లాడినవారిలో ప్రథముడు శ్రీ అల్లూరేనని, కృష్ణా, గోదావరి నదీజలాల వివాదంపై శ్రీ అల్లూరి ఎంతో పట్టుదలతోను, కార్యదక్షతతోను వ్యవహరించి ఆంధ్రులకు న్యాయం చేకూర్చారనీ యీ సభకు అధ్యక్షత వహిస్తూ కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మరుపిళ్లచిట్టి అన్నారు.

ఈ సమావేశం శ్రీ అల్లూరి, శ్రీ సుబ్బు తాతరాజుగార్ల మరణాలకు సంతాపాన్ని వెల్లడిస్తూ తీర్మానించి రెండు నిముషాంపాటు మౌనంగా నిలబడి వారికి శ్రద్ధాంజలి ఘటించింది.

శ్రీ బ్రహ్మయ్య ప్రసంగిస్తూ శ్రీ అల్లూరి సాహస జీవితాన్ని వివరించారు. వాడరేవు వేసంగి పాటశాలలో ఎన్ని దెబ్బలు తిన్నా తన వంధను, పట్టును వీడలేదన్నారు.

"ప్రజలను ఉత్సాహపరచి కార్యోన్ముఖులను చేయడంలో శక్తిసంపన్నుడు. విప్లవాత్మక కార్యక్రమాలను అమలుచేయడంలో ఎంత పట్టుదల చూపాడో నిర్మాణ కార్యక్రమాలలో కూడా అంత దక్షత చూపాడు. అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శిగా ఎంతో దక్షతతోను, నైపుణ్యంతోను వ్యవహరించి శ్రీ నెహ్రూ మన్ననలు పొందాడు.

"ఆయన అతివాదియే కాని, మితవాదులలోని సామ్యశోధనిని, అతివాదులలోని ఉత్సాహాన్ని మేళవించి దేశాన్ని ముందుకు తీసుకుపోయేవాడు. ఆంధ్రలో పెద్దలను, చిన్నలను ఒకచోట చేర్చే వారిలో ఇలాంటి వ్యక్తి లేడు. ఆంధ్రరాష్ట్రం వచ్చిన తర్వాత భారతవర్షంలోనే నాయకునిగా మెప్పు పొందాడు. ఆంధ్రరాష్ట్రావతరణసమయంలో ప్రజానాయకుడయిన ఆంధ్రకేసరిని తీసుకువచ్చి, ఆయనను ముఖ్యమంత్రిగా చేసి, నలుప్రక్కలా ఆంధ్రతేజాన్ని ప్రసరింపజేసి మన ఆంధ్రరాష్ట్రాన్ని వన్యశ్యామలం చేసేందుకు నూతన్ధ్యాయాన్ని ఆరంభించిన ఖ్యాతి శ్రీ అల్లూరికి దక్కింది. అల్లూరి, సంజీవరెడ్డి వరపురం సహకారంతో వ్యవహరించి రాష్ట్రాన్ని ఎంతో ముందుకు తీసుకుపోయారు.

(శ్రీ అల్లూరి మంచి శక్తివంతమైన ఉపన్యాసకుడు. ఆయన ప్రజలను ఎంతగానో మెప్పించేవాడు.

ఆగస్టు 13 న శ్రీ అల్లూరి మరణం ఖాయమనీ, 2, 3 గంటలలో పోతాడనీ డాక్టర్లు అన్నారు. తగిన ఏర్పాట్లలో ఉండమన్నారు. కాని రాత్రికి గండం తప్పింది. అప్పు డనుకున్నాం— మనవాడు యమధర్మరాజు దగ్గర కూడా గెలిచి వచ్చాడని. అలాంటి ఘటికుడాయన. గండం తప్పినా ప్రమాదం ఉన్నదనే డాక్టర్లు అంటున్నారు. కాని, కొంతకాలం జీవిస్తాడనుకున్నాం. ఆయన గొప్పతనాన్ని, వీరత్వాన్ని, స్వాతంత్ర్య సంపాదనలోను, రాష్ట్రాన్ని రూపొందించడంలోను పట్టుదల, దీక్ష, కార్యశూరత్వం మున్నగు వాటిని ప్రదర్శించాడు వాటిని ఆదర్శంగా పెట్టుకొని మనం కృషిచేయాలి. ప్రకాశం, సాంబమూర్తి, కాళేశ్వరరావుల స్థానాలు భర్తీ కాలేదు.

సమర్థ నాయకత్వం

వారి స్థానాలు భర్తీ కావడంలేదు. అలాగే అల్లూరి స్థానం కూడా. అందుచేత సమర్థ నాయకత్వాన్ని అలవరచుకోవాలి. ఆ తీరులో సంఘాన్ని తీర్చిదిద్దుకోవాలి. కాంగ్రెస్‌లో పాల్గొన్న శక్తిసంపన్నులు ముప్పైతొమ్మిది మంది మరణించారు. వేళ్లపై లెక్కపెట్టేవారు మాత్రమే మిగిలారు. ఈ సమయంలో యువకులు ఎంతగానో తమ కర్తవ్యాన్ని గురించి ఆలోచించుకోవాలి. కుటుంబాన్ని లెక్కచేయకుండా చిన్ననాటి నుంచి చనిపోయేవరకు దేశాన్ని గురించి పలవరిస్తూ, అనువులుబాసిన అల్లూరి ఆత్మకు శాంతి కలుగుగాక!" అన్నారు శ్రీ బ్రహ్మయ్య.

శ్రీ సుబ్బుతాతరాజును ప్రస్తావించి, ఆయన త్యాగధనుడనీ, ప్రకాశంగారికి హామీ మంతుని వంటి భక్తుడనీ అన్నారు. అల్లూరి మరణం రాష్ట్రానికే కాక దేశానికే లోటు అనీ, సుబ్బుతాతరాజు మరణం పశ్చిమ గోదావరికే కాక రాష్ట్రానికే లోటు అనీ అన్నారు.

తరువాత శ్రీ చిట్టి మాట్లాడుతూ శ్రీ అల్లూరి 16—18 ఏళ్ల వయస్సులో ఆంధ్రరత్న భవనంలో కిరోసిన్ దీపం పెట్టుపెట్టుకుని కాలకేసం చేసేవారన్నారు. బాలుడుగా కారాగారంలోనికి వెళ్లి, అక్కడి పాఠశాలలో విద్యను అభ్యసించాడనీ, విప్లవవాదులకు ఆటుపట్టు అయిన బెంగాలీ భాషను నేర్చుకొనడం అల్లూరికి ఎంతో సరదాగా ఉండేదనీ అన్నారు.

బాబు రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా విజయవాడకు వచ్చినప్పుడు— ప్రజలు తిండి, బట్టలకు అవస్థపడుతున్నందునను, దానిని గుర్తించే సిద్ధాంతం కాంగ్రెసులో లేనందునను—ఆయన రాకకు నిరసనగా అల్లూరి నల్లజండాలను ప్రదర్శించారనీ, అప్పుడు రాజన్‌బాబు పిలువగా అల్లూరి హిందీలో విస్పష్టంగా తన వాదాన్ని వినిపించారనీ అన్నారు. ఆ సమయంలో అల్లూరి సంతాప ప్రకటన చేశారు.

అల్లూరి మరణవార్త వినగానే తుని కాంగ్రెసు సంఘంవారు శాసనసభ్యులు శ్రీ కృష్ణంరాజు బహదూర్ అధ్యక్షతను సమావేశమై సంతాపతీర్మానం చేశారు. శ్రీ అల్లూరి దేశసేవను శ్రీ కృష్ణంరాజు బహదూర్ వివరించి జోహార్లు అర్పించారు.

అల్లూరి మరణంతో ప్రథమశ్రేణి నాయకుని కొరత రాష్ట్రానికి ఏర్పడిందని ఎర్రమిల్లి నరసింహారావు ఒక ప్రకటన చేశారు.

కర్నూలులో విచారం

శ్రీ అల్లూరి మరణవార్త కర్నూలు వాసులకు విచారం కలిగించింది. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి (ఎం. ఎల్. ఏ) పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య మాజీ శాసన సభ్యుడు (శ్రీ సి. పి. తిమ్మారెడ్డి, శ్రీయుతులు డాక్టర్. పి. పుల్లారెడ్డి, ఆర్. వి. శేషాద్రి ప్రభృతులు అల్లూరి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఆయన మరణం తీరని లోటు అని శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి అన్నారు.

శ్రీకాకుళంజిల్లా సోంపేట నుంచి శ్రీ సన్నా వీరభద్రరావు, శ్రీ ఎల్. వి. పాణిగ్రాహి (బారువ) టి. విశ్వనాథం (మందస) శ్రీ అల్లూరి మరణానికి సంతాపం తెలియజేశారు.

(స్వ. వి)

పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తాలూకా స్వర్ణకార సంఘంవారు శ్రీ గంటి రామారావు అధ్యక్షతను సమావేశమై శ్రీ అల్లూరి మరణానికి సంతాపం తెలియజేస్తూ తీర్మానించారు. శ్రీ అల్లూరి మరణవార్త విన్న వెంటనే తాడేపల్లిగూడెం స్థానిక బట్టల దుకాణాలన్నీ సంతాపసూచకంగా మూసివేశారు. బట్టల వర్తక సంఘంవారు శ్రీ మాణిక్యాలరావు అధ్యక్షతను సమావేశమై సంతాప తీర్మానం చేశారు.

రాజమండ్రిలో సంతాపం, హర్తాళ్

శ్రీ అల్లూరి మరణవార్త పిడుగువలె వచ్చిపడింది. స్వర్గీయ శ్రీ కళా అనంతరం ఏకైక ఆశాళువుగా ఉభయగోదావరి బిల్లాలకు కన్పించే అల్లూరి అస్తమయంలో ఆశనిపాతంలా వచ్చిందని, అల్లూరిలో 30 సంవత్సరాలుగా పరిచయం, సాహచర్యం గల ప్రముఖులు చాలమంది తమ సంతాపం వెల్లడించారు.

రాజమండ్రి వాణిజ్యమండలి, పట్టణ కాంగ్రెసు, యువజన కాంగ్రెసులు ఆదే శానుసారంగా వర్తకులు తమ తమ దుకాణాల బంద్‌చేసి స్వర్గీయుని పట్ల తమకు గల గౌరవసూచకంగా హర్తాళ్ జరిపారు.

(స్వ. వి)

శ్రీ అల్లూరి మరణంతో పశ్చిమ గోదావరిజిల్లాకు చురుకైన నాయకుని కొరత ఏర్పడిందని (శ్రీ పడింపల్లి వెంకటరాజు (అమలాపురం) ప్రకటించారు. పెంటపాడు శాసన సభ్యులు శ్రీ మూర్తిరాజు శ్రీ అల్లూరి మరణవార్తను తాడేపల్లిగూడెంలో విని క్రుంగిపోయారు. పోలవరం తాలూకా ఇరిగేషన్ సంఘం అధ్యక్షులు శ్రీ పదం సూర్యనారాయణమూర్తి "అవర భగీరథుని" వంటి శ్రీ అల్లూరి మరణానికి విచారం తెలియజేశారు.

స్వయంకృషివే అఖిలభారత ఖ్యాతి చెందిన శ్రీ అల్లూరి వంటి దేశభక్తుడు ఇంత చిన్నవయసులో మరణించడం ఆంధ్రప్రదేశ్ దురదృష్టమని పోలవరం నుంచి మాజీ శాసన సభ్యుడు శ్రీ పుసులూరి కోదండరామయ్య సరైనదో ముందువారు తెల్సుకోవాలి. ప్లానింగ్ మంత్రిపన్నులపరిశీలనాసంఘంకోసం తయారు చేసిన పత్రంనుంచి తమ ఆంకెలను ఉదహరించారు. ప్రజలు వాస్తవంగా వున్నదానికంటే ఎక్కువ భాగ్యవంతులుగా వున్నట్లుచూపి ఎక్కువ పన్నులు వేయవచ్చునని సూచించటానికి అంతకు సూరై వుండవచ్చు. నేనూ ప్రభుత్వం ప్రచురించిన పత్రాలనుంచేకాక్కలు తయారు చేశాను. 27 కోట్లపైచిలుకుమంది రోజుకు పావలాకు తక్కువమీద జీవిస్తున్నారనీ పదినవదిహేనుకోట్లమంది దినసరి ఆదాయం 2 ఆణాలకు తక్కువనీ తేలింది. గ్రామసీమ ఆదాయంలో 60 శాతం జవాళాలో 20 శాతంవున్న పైతరగతుల వారికి భుక్తమవుతోంది. ప్రజలలో 34 శాతంమందికి ఒక ఎకరాలోపు భూమిమాత్రమేవుండగా పొగుకులాయకు అయిన మొత్తం భూమిలో 14 శాతం జవాళాలో 1 శాతంమంది చేతుల్లో వుంది.

దేశంలో మిగిలా వాటికంటే పేదలైన 6 రాష్ట్రాలలో 20 కోట్ల గ్రామీణప్రజ మానవునికి అవర్ణమైన జీవితం గడుపుతున్నారు. ప్రభుత్వాని ఇంతకంటె గర్హించేది ఇంకేమీ వుండదు. ఆకలితో అలమటిస్తున్న కోటాను కోట్ల ప్రజకు రోజుకు కనీసం రెండుసార్లు కడుపునిండా తిండి లభించేటట్లు పకలంలో చేయకపోతే ఈ ఆకలిజ్వాలకు అగ్నిజ్వాలలుగా పరిణమించి ఈ ప్రభుత్వాన్నీ అది ఆశయంగా పెట్టుకొన్న సర్వాన్నీ అపహరించగలవు.

శ్రీ ఎస్. జి. రంగా అప్పుడు పే పే 3 ఆణాలూ, 7 ఆణాలూ అన్నది కాదనీ, 15 ఏండ్ల కాంగ్రెస్ పరిపాలన ఫలితంగా, రెండున్నర పంచవర్ష ప్రణాళికల అమలు అనంతరం జనసామాన్యము జీవిత పరిస్థితులు మెరుగయినదా లేదా అన్నదేనని అన్నారు.

మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో సాలీనా 4 శాతం, రెండవ ప్రణాళిక కాలంలో సాలీనా 5 శాతం తలపరి ఆదాయం పెంచాలని ప్రభుత్వం ఆశించింది. కాని ఆ ఆశ నిరాశ అయింది. మొదటి ప్రణాళిక అయిదేండ్లలో 8. 2 శాతానికి, రెండవ ప్రణాళిక అయిదేండ్లలో 9.7 శాతానికి మాత్రమే ఆ అభివృద్ధి సాధ్యమయింది. అని ఆయన అన్నారు.

ఆకలి దారిద్ర్యాల నిర్మూలనంలో అశ్రద్ధ

ప్రతికూలపక్షాల తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: దేశంలో దారిద్ర్యాన్నీ తుంగార్తినీ లేకుండా చేయటంపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని ఇవ్వాళ లోక్‌సభలో సోషలిస్టు, కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీలవారు ఘాటుగా విమర్శించారు.

జాతీయాదాయం పంపిణీ తీరును గురించి శ్రీ రామమనోహర లోహియా లేవదీసిన చర్చలో నేడు కాంగ్రెస్ తరఫున, శ్రీ ఆర్. ఆర్. మొరార్కా ఒక్కరే మాట్లాడుతూ స్వాతంత్ర్యవచ్చిన దరిమిలా ప్రజల పరిస్థితి మెరుగయిందనీ, 27 కోట్లమంది రోజుకు వాలుగణాలకు తక్కువ మొత్తంతో బ్రతుకుతున్నారనీ శ్రీ లోహియా చెప్పినది నిజంకాదనీ అన్నారు. అందుకు బలంగా ఆయన కొన్ని అంకెలను ఉదహరించారు.

శ్రీ హీరేన్ ముఖర్జీ ఆదాయాలలో కానవస్తున్న వ్యత్యాసాలూ, కొన్నివర్గాల ప్రజలు అనుభవిస్తున్న దుర్భర కష్టదారిద్ర్యాలు తొలగించబడకపోతే విప్లవం రావచ్చునని హెచ్చరించారు.

శ్రీ లోహియా ఘాటుగా అన్నారు: ప్రజలలో ఎక్కువమంది ఈనాడుకూడా ఎంత పేదరికంలో జీవిస్తున్నారో ప్రభుత్వానికి అసలు తెలిసినట్లేలేదు. ప్రభుత్వం ఈ సమస్య యొక్క తీవ్రతను, విస్తృతిని గ్రహించితే తప్ప దీని పరిష్కారానికి మార్గం కనుగొనటం జరగదు. ప్రజల్లో 27 కోట్లమంది రోజుకు 3 ఆణాలు ఆదాయంపై బ్రతుకుతున్నారని నేను ఇదివరలో చెప్పినదానిని ప్రభుత్వం సవాలు చేసింది. కాని ప్రభుత్వం తరఫు వారు తెల్పిన అంకెలలోకూడా లేదావుంది. ప్రధాన మంత్రి 15 ఆణాలు అంటే, ప్లానింగ్ మంత్రి 7½ ఆణాలు అన్నారు. ఇందులో ఏది సరైనదో ముందువారు తెల్సుకోవాలి. ప్లానింగ్ మంత్రిపన్నులపరిశీలనాసంఘంకోసం తయారు చేసిన పత్రంనుంచి తమ ఆంకెలను ఉదహరించారు. ప్రజలు వాస్తవంగా వున్నదానికంటే ఎక్కువ భాగ్యవంతులుగా వున్నట్లుచూపి ఎక్కువ పన్నులు వేయవచ్చునని సూచించటానికి అంతకు సూరై వుండవచ్చు. నేనూ ప్రభుత్వం ప్రచురించిన పత్రాలనుంచేకాక్కలు తయారు చేశాను. 27 కోట్లపైచిలుకుమంది రోజుకు పావలాకు తక్కువమీద జీవిస్తున్నారనీ పదినవదిహేనుకోట్లమంది దినసరి ఆదాయం 2 ఆణాలకు తక్కువనీ తేలింది. గ్రామసీమ ఆదాయంలో 60 శాతం జవాళాలో 20 శాతంవున్న పైతరగతుల వారికి భుక్తమవుతోంది. ప్రజలలో 34 శాతంమందికి ఒక ఎకరాలోపు భూమిమాత్రమేవుండగా పొగుకులాయకు అయిన మొత్తం భూమిలో 14 శాతం జవాళాలో 1 శాతంమంది చేతుల్లో వుంది.

దేశంలో మిగిలా వాటికంటే పేదలైన 6 రాష్ట్రాలలో 20 కోట్ల గ్రామీణప్రజ మానవునికి అవర్ణమైన జీవితం గడుపుతున్నారు. ప్రభుత్వాని ఇంతకంటె గర్హించేది ఇంకేమీ వుండదు. ఆ

దక్షిణ వియత్‌నాం విదేశాంగ మంత్రి శ్రీ ఢిం-వాన్-చౌ (రాజీనామా చేసినట్లు ఈ మధ్య వార్తలు వచ్చాయి) ఈ నెల 5 వ తేదీన ఢిల్లీలో ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొన్నారు.

వరంగల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయం స్థాపన

రెవెన్యూమంత్రి రామచంద్రారెడ్డి హామీ

(స్వకీయ ప్రతినిధి)

వరంగల్, సెప్టెంబర్ 8: వరంగల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయం (శ్రీ) కళాశాలను స్థాపించాలన్న వరంగల్ ప్రజాభీష్టముతో సంపూర్ణముగా ఏకీభవిస్తున్నానని, సమయము వచ్చినప్పుడు ఈ విషయంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి మొన్న హామీ ఇచ్చారు.

స్థానిక ఆర్ట్స్, సైన్సు కళాశాల విద్యార్థిసంఘానికి ప్రారంభోత్సవాన్ని దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ [illegible] అర్థం చేసుకుని ప్రజలలో ప్రజా[illegible]బ్లిడ్, కల్గేట్లు చేయడం ముఖ్య[illegible] నూకల రామచంద్రారెడ్డి [illegible]రావు, [illegible] [illegible]డిన పిదప [illegible]లించారు. ఏ హోదాలో వై[illegible]న్నానో చేసేందుకు సిద్ధంగా[illegible]గను ఎక్కువమంది విద్యార్థులు [illegible] విద్యార్థి సైనికదళంలో చేరాలన్నారు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ఇంకా యిలా అన్నారు: "విద్యాభివృద్ధికగాను చేసిన కేటాయింపును, చైనా దురాక్రమణ ఫలితంగా ఏర్పడిన అసాధారణ పరిస్థితిదృష్ట్యా కోత కోయడమైనది. కొన్ని పథకాల అమలుకు మరికొంతకాలము వేచివుండవలసి వుంటుంది.

విద్యాప్రమాణము పడిపోతున్నదిక విద్యాప్రమాణం పడిపోకుండా చూచేందుకు, విద్యాప్రమాణాన్ని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకునేనిమిత్తము, విద్యాప్రమాణము పడిపోవడానికి గల కారణాలేమిటో విచారించాలి. ఎక్కువమంది వ్యవసాయంపై ఆధారపడివా దేశంలో, భూమిపైవున్న వత్తిడిని తగ్గించేందుకు పారిశ్రామికాభివృద్ధి ఒక్కటే పరిష్కారమార్గము: వారి నిరుద్యోగసమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పారిశ్రామికాభివృద్ధిని సాధించాలి.

సంగర్షమైన పరిజ్ఞానము, వివేకము బలం పెరుగును తయారుచేయడమే విద్యా లక్ష్యము. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థిదశలో కృషి చేయాలి."

కళాశాల ప్రిన్సిపాల్ (శ్రీ) పి. ఎల్. ఎన్. శర్మ సభకు అధ్యక్షత వహించారు. విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ కె. నందన్‌రెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ కె. మోహనరెడ్డి వందనసమర్పణ చేశారు.

రావుసాహిబ్ రావు సూర్యారావు మృతి

కాకినాడ, సెప్టెంబర్ 8 కిర్లంపూడి షుగర్‌మిల్స్ డైరెక్టరు, నందమ సంస్థానం, పిఠాపురం వాస్తవ్యులు అయిన శ్రీ రావు సాహెబ్ రావు సూర్యారావు (86) మొన్న ఉదయం స్వగృహంలో పరమపదించారు. వీరి మృతికి సానుభూతిపరంగా, గత 10 రోజులుగా సాగుతున్న సత్యాగ్రహాన్ని కిర్లంపూడి షుగర్‌మిల్స్ కార్మికులు చాలించారు. (స్వ. వి.)

MODI'S
STEARIC ACID (I.S.I)
మోడీవారి కొవ్వుగల ఆమ్ల ద్రావకము (ఐ.ఎస్.ఐ)
(రబ్బరు, వస్త్రములు, అలంకరణ సామగ్రి పరిశ్రమలకు)
వర్తకులు
మద్రాస్ - మైసూర్ - మధ్యప్రదేశ్ - కేరళ & ఆంధ్రప్రదేశ్
లయందు జిల్లా డిస్ట్రిబ్యూటర్ల పనికై దరఖాస్తుచేయి గోరదమైనది.
ఆసక్తిగలవారు వ్రాయండి.
మోడీ గ్యాస్ & కెమికల్స్
మోడీనగర్ (యు. పి.)
MGC—NP—115

రాజ్యాంగం 17-వ సవరణ బిల్లు

కమ్యూనిస్టు ఒత్తిడివల్ల తేలేదని నెహ్రూ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: భూసంస్కరణలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ (17-వ) బిల్లును ప్రభుత్వం పట్టుదలతో పార్లమెంటు ముందు పెట్టడంవల్లనే కమ్యూనిస్టుల ఒత్తిడే కారణమని నేడు లోక్‌సభలో శ్రీ ఎన్. జి. రంగా ఆరోపించగా, ప్రధాని నెహ్రూ అది శుద్ధ పొరపాటు అయిన ఆరోపణ అని ఖండించారు.

అంతకుముందు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి సత్యనారాయణసిన్హా ఈ బిల్లును ఖాయింటుకమిటీ వరి లకు పెట్టాలన్న ప్రతిపాదన ఎప్పేవారంలో వస్తుందని సభకు తెలియజేశారు.

దానిమీదట శ్రీ రంగా ఇట్లా అన్నారు: వివాదగ్రస్తమయిన షరుతులతో బిల్లును అంతర పరిస్థితిలో తీసుకు రారాదని మేము ప్రధానమంత్రిని కోరాము. అయినా ఈ సమావేశం చివరి రోజులలో ఈ బిల్లును తీసుకు రావటం విచారకరం. ప్రభుత్వం ఈ నిర్ణయం చేయటం మాకు చెంప పెట్టు. కమ్యూనిస్టులకు 'మేలు' చేయటం.

అంతట ప్రధాని ఇట్లా అన్నారు: కొందరు కమ్యూనిస్టు వర్గాల ఒత్తిడికి లొంగి ప్రభుత్వం ఏదోచేసినట్లు ఆచార్య రంగా ఆరోపించారు. అది ఒక విధంగా నిందించటం. శ్రీ రంగాకు ఒక్కవిషయం విన్నవిస్తున్నాను. ప్రభుత్వానికి సంబంధించినంతవరకూ ఆచార్య రంగా గానీ, కమ్యూనిస్టులు గానీ, మరెవరు గానీ ఒత్తిడిచేయటం మా కు సమ్మతమే. ఎవరేమి చెప్పినా తదనుగుణంగా నిర్ణయించటమే మా పని.

ఈ బిల్లును ప్రభుత్వమూ, ప్లానింగ్ కమిషనూ భాగా ఆలోచించి తర్వాతనే తీసుకు వచ్చాము. ఈ లోగా ఆచార్యరంగా దీనికి వ్యతిరేకత తెలుపుతూ నాకు ఉత్తరం వ్రాశారు. ఇంకా కొందరుకూడా వ్రాశారు. అన్ని విషయాలూ ఆలోచించిన తర్వాత ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టటానికి నిశ్చయించింది. అదు విషయం ఏమిటంటే భూమికి సంబంధించిన చట్టాల సందర్భంలో ఆచార్య రంగా అభిప్రాయాలూ మా అభిప్రాయాలూ భిన్నమైనవి.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ 75 వ జన్మదినోత్సవ సందర్భాన ఉపరాష్ట్రపతి డా. జకీర్ హుస్సేన్ కేంద్ర భారీపరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళి శుభాకాంక్షలు తెలిపారు.

అగ్నిపర్వతం ప్రేలి 50 మంది మృతి

బాలిదీవిలో దుర్ఘటన

జకార్తా, సెప్టెంబరు 7: బాలిదీవిలో గత గురువారం 'మౌంట్ బాటున్' అనే 5500 అడుగుల ఎత్తు అగ్నిపర్వతం ప్రేలి, కనీసం 50 మంది చనిపోయారని, మరో 100 మంది గాయపడ్డారని శుక్రవారానికి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఈ చనిపోయినవారు పర్వతానికి దక్షిణాన వున్న రెండు గ్రామాలకు చెందినవారని, ఇంకా చాలా గ్రామాలకుకూడా నష్టం వాటిల్లనదనికూడా తెలుస్తున్నది.

అగ్నిపర్వత శాస్త్రజ్ఞులు, ప్రభుత్వ అధికారులు రెడ్‌క్రాస్ బృందాలతో అగ్నిపర్వతం ప్రేలడంవల్ల దెబ్బతిన్న ప్రాంతానికి వెళ్ళారు.

ఉపాధ్యాయులలో నిస్పృహను తొలగించాలి

న్యాయమూర్తి గోపాలరావు ఎక్బోటే సలహా

హైదరాబాద్, సెప్టెంబర్ 7: "ఉపాధ్యాయులలో నేడు ప్రబలంగావున్న అసంతృప్తిని, నిస్పృహను తొలగించడము చాలా అవసరం. వ్యక్తి, సంఘం, గృహము పురోగతికి విద్యను ఆధారముగా గుర్తించి తప్ప మనము నిర్మించదలచుకున్న సమ్మవాదనరహిత సమాజం ఎలా మావి అవుతుంది" అని న్యా॥ గోపాలరావు ఎక్బోటే అన్నారు.

రవీంద్రభారతిలో విద్యాశాఖ ఆధ్వర్యాన రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ జన్మదినోత్సవముతోపాటు జరుగుతున్న అఖిలభారత ఉపాధ్యాయ దినోత్సవాల నిన్నటితో ముగిశాయి. న్యా॥ ఎక్బోటే ముగింపు ఉపన్యాసంచేశారు.

విద్యాశాఖ డైరెక్టరు డాక్టరు వి. సి. వామన్‌రావు శ్రీ ఎక్బోటేని పరిచయంచేశారు. కార్యక్రమం వినోదకార్యక్రమంతో ముగిసింది. విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ హోల్మన్ వందనసమర్పణచేశారు.

మొన్న సాయంత్రం రవీంద్రభారతిలో ఉపాధ్యాయ దినోత్సవసభకు అధ్యక్షత వహిస్తూ విధులు, బాధ్యతలకు తగ్గట్టుగా ఉపాధ్యాయులకు జీతాలుండాలని చెప్పారు.

ప్రారంభములో విద్యామంత్రి ఉపాధ్యాయులకు జాతీయవిధిని ప్రారంభించిన మాజీ కేంద్ర విద్యామంత్రి శ్రీ కె. యల్. శ్రీమాలీ సేవను ప్రస్తుతించారు. ఉపాధ్యాయులందరితో పాటు జన్మదినోత్సవము జరుపుకుంటున్న డాక్టరు రాధాకృష్ణన్‌కు అభినందనలు తెలియజేశారు.

విద్యామంత్రులలో ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యముగూర్చి మాట్లాడుతూ కౌన్సిళ్లలో ఉపాధ్యాయుల ప్రతినిధులు వున్నారనీ, వారి కోరికలు తెలుపుకొనుటకు తగిన అవకాశము వుందనీ, ఉపాధ్యాయుల ఉద్యోగవిరమణ వయస్సును 55 నుంచి 58 కి పెంచారని శ్రీరాజు అన్నారు.

విద్యాశాఖ డైరెక్టరు డాక్టరు వి. సి. వామన్‌రావు సంగతులు చెప్పి వృత్తికి నూతన విలువలు చేకూరుటకు ఉపాధ్యాయులు కృషి చేయవలసి వున్నారు ఉపాధ్యాయుల జీవన ప్రమాణ మువలా తక్కువగా వుందని చెప్పారు.

శ్రీయుతులు వి. పి. రాఘవాచారి కె. వి. యోగేంద్ర; కుమారి ఆడల్జన్ ఉపన్యసించారు.

తరువాత ఏర్పడిన వైజ్ఞానికశాస్త్ర కార్యక్రమంలో నగరములోని వివిధ పాఠశాలలు పాల్గొన్నాయి.

సైనికపాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. జె. సామనులందరం కార్యక్రమాన్ని వ్యాఖ్యానించారు.

సమితి పెట్టుబడి అభివృద్ధినిధి

ధనికదేశాలు వ్యతిరేకపైఖరి వదులుకోవాలని జోషి విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 7: ఐక్యరాజ్యసమితి పెట్టుబడి అభివృద్ధినంస్థపట్ల ధనిక దేశాలు తమ వ్యతిరేక పైఖరిని వదులుకొని, ఇటు ధనిక దేశాలకు, అటు నిర్ధనిక దేశాలకు - ఉభయ తారకంగా వుండే సానుకూలపైఖరిని అవలంబించాలని భారతదేశం ఒక విజ్ఞప్తి చేసింది.

సమితిలోలాగు ఈ సంఘంలో 25 రాజ్యాలకు ప్రాతినిధ్యం వున్నది. ఈ సంఘం నిన్న సమావేశమైంది. భారత ప్రతినిధి, అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్.ఎల్.ఎన్. సిన్హా ఈ సంఘం సమావేశంలో మాట్లాడుతూ ఇంకా అట్లా అన్నారు: పెట్టుబడి అభివృద్ధినిధిని నిర్వాటుచేయడం విషయములో ఎవరికీ అభిప్రాయ భేదంలేదు అన్నిరాజ్యాలు ఇందుకు ఆమోదించాయి. ఇప్పుడు ఆ నిర్ణయాన్ని అమలుజరపడం ఎట్లాగు అన్నది ఒక్కటే తరువాయిగా వుంది.

"ధనికదేశాలు ఇందుకు సహాయాన్ని అధికం చెయ్యాలి. అట్టి సహాయం చేయడంవల్ల, ఆ సహాయంచేసే దేశాలకుగూడా లాభం జరుగుతుంది.

"మాస్కో ఒప్పందంవల్ల నిరాయుధీకరణం దగ్గరలో వదుతున్నట్లు కన్పిస్తున్నది. అందువల్ల నిర్మనదేశాలకు, ధనికసహాయంచేయగల పరిస్థితి ఏర్పడుతుందని మేము ఆశిస్తున్నాము.

సంపూర్ణ రామేశ్వర యాత్ర
వివరాలకు: సీతారామ యాత్రా స్పెషల్
తిరుపతి, చిత్తూరు జిల్లా.

మీకు చాలా ఉపయోగం
వటిక వేడిచేసి తేలు కుట్టినచోట అంటించితే వెంటనే బాధ పోతుంది. నిత్యజీవితాని కుపయోగించే ఇలాంటి 200 ఆయుర్వేద రహస్యాలు 'చేతివనులు' పుస్తకంలో ఉన్నాయి. అతి చౌకగా మంచిబలానికి, పిప్పిపంటి పోటుకీ, మొటిమలకు, మూలశంఖకు శరీర నొప్పులకు, నరాల బలహీనతకు, గుండె బలానికి, వాతాన్ని పోగొట్టే వి, ఇలాంటి వెన్నో సులువుగా, స్వంతంగా చేసుకొనే పద్ధతు లందున్నాయి. ఇంకా అత్తర్లు, తలనూనెలు, సబ్బు, స్నో, టూత్ పేస్టు, పౌడర్లు మొదలయినవన్నీ చేసేపద్ధతు లున్నాయి. 'చేతివనులు' అనే ఈ పుస్తకం చాల ఉపయోగమైనదిగా ఉన్నదని 3-8-52 ఆంధ్రప్రభ వ్రాసింది. వెల రు. 3-50 పై॥ పోస్టు ఖర్చులు ఉచితం. వెంటనే క్రిందిచోట మాత్రమే దొరుకును. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రరాష్ట్రం వి. పి. పోస్టులో వెంటనే మీకుకూడా ఒక పుస్తకం పంపబడును.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press: 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras 22244 & 21747 Hyderabad. 42703

నారాయణగూడాలో ఉత్సవం

నారాయణగూడా, బాలికల నర్సర్క ఉన్నత సెకండరీ పాఠశాలలో రాష్ట్రపతి జన్మదినోత్సవమునకు అధ్యక్షతవహిస్తూ ఉపాధ్యాయులు అంతర్జాతీయ సద్భావమునకు, శాంతికి కృషి చేయాలనీ, అప్పుడు ఉపాధ్యాయుడు జాతీయ నిర్మాతస్థాయినుండి అంతర్జాతీయ నిర్మాత స్థాయికి పోగలడనీ కౌన్సిలర్ అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు చెప్పారు.

హనుమంతరావు జాతీయపతాకమును ఎగురవేశారు. శ్రీ వామన్‌రావు, శ్రీమతి శ్యామారఘవీరరావు, కుమారి ఆర్. గౌరి నాగేశ్వరి, కుమారి టి. సుందరం, కుమారి సీతా, కుమారి యశోధ, శ్రీమతి పి. కనకమణి మాట్లాడారు.

సారస్వత పరిషత్‌లో

నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. రాదేవ్ బోగుర్ కుంట, ఆంధ్రసారస్వత పరిషత్‌లో నిన్న జరిగినసభకు అధ్యక్షత వహిస్తూ, ఉపాధ్యాయులశ్రేయస్సును గమనించవలసిందిగా తల్లిదండ్రులను కోరారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి ఉదారముగా నిధులు ఇవ్వించవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

శ్రీయుతులు వాసుదేవనాయక్ (ఉపసభాపతి) వి. పి. రాఘవాచారి, సి. సోమసుందరం, వామన్‌రావు అంజత్సీ, రహబుల్ అలీ, జాలయ్య డాక్టరు రాధాకృష్ణ జీవితవిశేషాలు తెలియజేశారు.

అడికమెట్ నాయుడ్లు, ఖయిరీతాబాద్, హిమాయత్‌నగర్, కాచిగూడా బాలికల ప్రాథమిక పాఠశాలల సిబ్బంది విద్యార్థులు రాధాకృష్ణ జన్మదినోత్సవమును, ఉపాధ్యాయుల దినమును కాచిగూడాలోని కేంద్రబాలికల ప్రాథమిక పాఠశాలలో వైభవంగా జరిపారు.

ఈ సందర్భము ఊరేగింపు, జండాలనికయం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఆనందమ్మ పుష్పవానికి అధ్యక్షత వహించారు. శ్రీమతి పి. లక్ష్మి ఉపన్యసించారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సులోచన వందన సమర్పణచేశారు తరువాత వైజ్ఞానిక కార్యక్రమం జరిగింది.

విద్యామంత్రి అభిప్రాయం

విద్యామంత్రి శ్రీ ఎ. వి. జి. రాజు

బాలలకు ప్రీ-ప్రైమరీ స్కూళ్ల బాలగ్రామాల స్థాపన

రాష్ట్రాల సాంఘిక సంక్షేమశాఖల కార్యదర్శులు, డైరెక్టర్ల సిఫార్సులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: రాష్ట్ర సాంఘిక సంక్షేమ కార్యదర్శులు, డైరెక్టర్లు రెండురోజుల యిచట సమావేశమై పిల్లలకు అనేక ప్రీ-ప్రైమరీ స్కూళ్లను నెలకొల్పుటం, అంటురోగాలను నివారించే చర్యలు తీసుకోవటం బాలగ్రామాలను స్థాపించటం, పుట్టపూట పనిచేసే కార్మికులను స్థాపించటం వంటి సూచనలు చేశారు. సమావేశం నిన్నటితో పూర్తయింది. భారత ప్రభుత్వ సంయుక్త విద్యాసలహాదారు శ్రీ ఆర్. కె. కపూర్ అధ్యక్షత వహించారు.

సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలంటే అవసరమైన యంత్రాంగాన్ని ముఖ్యంగా రాష్ట్రస్థాయిలో క్రమబద్ధం చేయాలని సభ్యులు సూచించారు.

పరిశోధనపట్ల ఎక్కువశ్రద్ధను తీసుకోవాలని వారు కోరారు. ఇందుకు ఒకవిభాగం సంఘాన్ని ఏర్పాటు చేయాలని, సాంఘిక సేవా పాఠశాలల్లో పరిశోధనా విభాగాలను నెలకొల్పాలని వారు సిఫార్సుచేశారు. ఈ నెల 12వ సాంఘిక సంక్షేమకార్యవర్గం సమావేశమైనప్పుడు ఈ సిఫార్సులను పరిశీలిస్తుంది.

స్త్రీ సంక్షేమ రంగంలో ఉద్యోగాలు చేస్తున్న స్త్రీలకు హాస్టళ్లను నిర్మించాలని, పారిశ్రామికవాడల్లో స్త్రీలకొరకు అనుబంధ ఫ్యాక్టరీలను నెలకొల్పాలని, స్త్రీలకు వృత్తి సంబంధమైన శిక్షణనిచ్చే అవకాశాలను ఎక్కువగా కల్పించాలని సభ్యులు సూచించారు.

వయోవృద్ధులకు ఆశ్రయాలను నిర్మించాలని అన్నిరాష్ట్రాలలో వయోవృద్ధులకు పించన్లనిచ్చే పథకాలను అమలుచేయాలని వారు కోరారు.

మామూలు పాఠశాలల్లో అంధ బాలంకు విద్య నేర్పే కార్యక్రమాన్ని నిరాహరపరచాలని కేంద్రప్రభుత్వం ఎంకల్పిస్తున్నట్టు సమావేశ సభ్యులకు విన్నవించబడింది.

అంగన్వాడి కల్యాణకు మరికొన్ని ప్రత్యేక ఉద్యోగ సాధక కేంద్రాలను, ఉత్పత్తి కేంద్రాలను ప్రత్యేక గ్రామీణ పథకాలను ఏర్పాటుచేయాలని సభ్యులు సూచించారు.

"నా మొట్టమొదటి బస్సులన్నీ బాగానే కన్పించాయి. బస్సులు త్వరగా ప్రారంభించాలనే కుతూహలంతో ఏమీ అడగకుండా ఆ బస్సులను కొన్నాను. కొద్ది రోజులకే బస్సులు చెడిపోయి పరిస్థితులు దిగజారిపోతున్నాయని ఎంతో విచారించాను. సహించలేనంత గడగడ శబ్దాన్ని గురించి ఇతర చప్పళ్ళను గురించి ప్రయాణీకులు ఫిర్యాదుచేశారు. వీరి అసంతృప్తివల్ల బస్ బాడీలను గురించి వాటి నిర్మాతలను గురించి తెలుసుకోక తప్పదికాదు. ఇకముందు బస్ బాడీలకు టివియస్ వారినే నమ్ముకోవాలని నిశ్చయం చేసుకున్నాను.



1. టివియస్‌లో వారు ప్రత్యేకంగా నా అవసరాలను గురించి బాగా ఆలోచించి ప్యూయల్ ఖర్చు ఎంతో తక్కువయ్యేటంత తేలికైన బాడీని రోడ్డు పరిస్థితులు ఎట్లున్నా తట్టుకోగలంతటి బలిష్ఠమైన బాడీని నాకు ఏర్పాటు చేసారు.
2. వారు బాగా ఊరబెట్టిన కర్రనే ఫ్లోర్‌లకు ఉపయోగిస్తారు. నిర్మాణక భాగాలకు విశిష్టకరమైన ఉక్కును పానెలింగ్‌కు అల్యూమినియంను ఉపయోగిస్తారు.

"టివియస్‌వారు నిర్మించిన నా బస్సులు మూడేళ్ళైంది ఇంకా కొత్తగా ఉండి కొత్తవాటిలాగే పనిచేస్తున్నాయి. సహజమే! నా బస బాడీలన్నీ టివియస్ వారిచేతే నిర్మిస్తాను. చివరిది కొత్తరకపు టిల్టింగ్-బాక్-రెస్ట్ సీట్లుకలది - ప్రయాణీకులు ఎంతో మెచ్చుకుంటున్నారు."

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ సంస్థ)
మధురై

"ఇప్పుడు బాగా తెలిసింది నాకు"

TVS